నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 29-12-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 121 | పేజీలు:4 | వెల: రూ.1/-

రెండు తరాలు గడిచాయి - రెండు క్షణాలు కోల్పోకూడదు- విద్యార్థులకు 'మోడీ' పిలుపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:ఐఐటి కాన్ పుర్ లో ఈ రోజు న జరిగిన 54వ స్నాతకోత్సవాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరై, సంస్థాగత బ్లాక్ చైన్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం ద్వారా డిజిటల్ డిగ్రీ లను ఇచ్చారు.

ఇన్స్ టిట్యూట్ కు చెందిన విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు న కాన్ పుర్ కు ఒక గొప్ప రోజు ఎందుకంటే, మెట్రో సదుపాయాని కి ఈ నగరం నోచుకొంటున్నది, మరి దీనితో పాటు గా ఉత్తీర్ణులైన విద్యార్థుల రూపం లో ప్రపంచాని కి ఒక బహు విలువైన కానుక ను కాన్ పుర్ అందిస్తోందన్నారు. ప్రముఖ విద్యాసంస్థ లో విద్యార్థుల యాత్ర ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "ఐఐటి కాన్ పుర్ లో చేరింది మొదలు ఉత్తీర్ణులు కావడం వరకు చూస్తే ఈ మధ్య లో మీరు మీ లోపల ఒక పెద్ద మార్పు ను గమనించే ఉంటారు. ఇక్కడ కు వచ్చే కంటే ముందు ఏదో అజ్ఞాత భయం గాని లేదా తెలియని తనం తాలూకు ప్రశ్న గాని మీలో రేకెత్తి ఉండి ఉంటుంది. ఇప్పుడు ఏదో తెలియని భయమంటూ ఏం లేదు. ఇప్పుడు యావత్తు ప్రపంచాన్ని తెలుసుకొని అర్థం చేసుకొనే ధైర్యం ఉంది. ఇప్పుడిక తెలియని దాని గురించిన ప్రశ్నలు ఎంత మాత్రం లేవు. ఇప్పుడు ఉన్నదల్లా సర్వశ్రేష్ఠమైన దాని ని గురించిన వెతుకులాటే. ఇంకా యావత్తు ప్రపంచం లో మీదే పైచేయి కావాలన్న కల ఉన్నది" అని ఆయన అన్నారు.

కాన్ పుర్ కు ఉన్నటువంటి చారిత్రిక వారసత్వాన్ని, సామాజిక వారసత్వాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, భారతదేశం లోని అమిత వైవిధ్యభరితమైన నగరాల లో ఒక నగరం కాన్ పుర్ అని పేర్కొన్నారు. "సతీ చౌరా ఘాట్ నుంచి మదారీ పాసీ వరకు, నానా సాహబ్ నుంచి బటుకేశ్వర్ దత్త్ వరకు.. ఎప్పుడయితే ఈ నగరాన్ని కలియదిరిగామో.. అప్పుడు మనం స్వాతంత్ర్య సంగ్రామం తాలూకు ప్రాణసమర్పణం యొక్క గౌరవాన్ని, ఆ గౌరవాన్విత గతం లోకి విహారం చేస్తున్నటువంటి అనుభూతి ని పొందుతూ ఉన్నట్లు గా తోస్తుంది" అని ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చారు.

ఉత్తీర్ణత ను సాధించిన విద్యార్థుల జీవనం లో వర్తమాన కాలానికి ఉన్న ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. 1930వ దశకం నాటి కాలం నేపథ్యాన్ని ఆయన విపులం గా వివరించారు. "ఆ కాలం లో, 20-25 ఏళ్ళ వయస్సు కలిగిన యువతరం 1947 వరకు వారి యాత్ర, 1947వ సంవత్సరం లో స్వాతంత్ర్యం లభించడం.. ఈ ఘట్టాలు వారి జీవనం లో బంగారు రోజులు అని అనుకోవచ్చు. ఈ రోజు న మీరు కూడా ఒక విధం గా అటువంటి స్వర్ణ యుగం లోకి అడుగు పెడుతున్నారు. ఏలాగయితే ఈ దేశ జీవనం లో ఇది 'అమృత కాలం' అయినట్లు గానే, అదే రీతి న ఇది మీ యొక్క జీవనం లో సైతం 'అమృత కాలం' సుమా " అని ఆయన అన్నారు.

కాన్ పుర్ ఐఐటి కార్య సాధనల ను గురించి ప్రధాన మంత్రి విడమరచి చెప్తూ, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞాన ముఖచిత్రం వృత్తికుశలత కలిగిన వారికి అందిస్తున్న అవకాశాల ను తెలియ జేశారు. ఎఐ, శక్తి, జలవాయు సంబంధి పరిష్కారాలు, ఆరోగ్య రంగ సంబంధి పరిష్కారాలు మరియు విపత్తు నిర్వహణ లో సాంకేతిక విజ్ఞానం వంటి రంగాల లో ప్రాప్తిస్తున్నటువంటి అవకాశాల ను ప్రధాన మంత్రి సూచిస్తూ, "ఇవి మీ బాధ్యత లు మాత్రమే కాదు, ఇవి అనేక తరాల యొక్క స్వప్నాలు కూడాను. ఈ కలల ను నెరవేర్చే సౌభాగ్యం మీకు దక్కింది. ఈ కాల ఖండం గొప్ప గొప్ప లక్ష్యాల విషయం లో నిర్ణయాలు తీసుకొని, ఇంకా వాటి ని సాధించడం కోసం మీ సర్వ శక్తుల ను ఒడ్డవలసినటువంటి తరుణం" అన్నారు.

ఇరవై ఒకటో శతాబ్దం పూర్తి గా సాంకేతిక విజ్ఞానం పైన ఆధారపడి నడుస్తుంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఈ దశాబ్దం లో సైతం సాంకేతిక పరిజ్ఞానం వేరు వేరు రంగాల లో తన ఆధిపత్యాన్ని పెంచుకోనుంది. సాంకేతిక విజ్ఞానాని కి తావు లేనటువంటి జీవనం ఒక రకం గా అసంపూర్ణం గా మిగలనుంది అని ఆయన చెప్పారు. జీవితం యొక్క సాంకేతిక విజ్ఞానం యొక్క స్పర్థ కు సంబంధించిన ఈ యుగం లో విద్యార్థులు తప్పక ముందడుగు వేస్తారు అని ఆయన అభిలషించారు. దేశ ప్రజల ఆలోచన ధోరణి కి సంబంధించిన తన అభిప్రాయాన్ని ప్రధాన మంత్రి విద్యార్థుల కు వెల్లడించారు. "ఇవాళ దేశం యొక్క ఆలోచన విధానం మరియు వైఖరి మీ లాగానే ఉంది. ఇది వరకు ఆలోచన విధానం మొక్కుబడి గా ఉండేది అనుకుంటే, ఇవాళ ఆలోచన విధానం అనేది క్రియాత్మకం గా, ఫలితాన్ని సాధించడం ప్రధానం గా ఉన్నది. మునుపు సమస్యల నుంచి పరారు అయ్యేందుకు ప్రయత్నం జరిగితే, మరి ఇప్పుడు సమస్యల ను పరిష్కరించడం కోసం సంకల్పాలు తీసుకోవడం జరుగుతున్నది" అని ఆయన వివరించారు.

స్వాతంత్ర్యం తాలూకు 25వ వార్షికోత్సవం నాటి నుంచి జాతి నిర్మాణాని కి వినియోగించవలసిన కాలాన్ని కోల్పోవడం పట్ల ప్రధాన మంత్రి క్షోభ ను వ్యక్తం చేశారు. ''ఎప్పుడైతే దేశ స్వాతంత్ర్యం 25 సంవత్సరాల ను పూర్తి చేసుకొన్నదో, అప్పటికంతా మనం మన సొంత కాళ్ళ మీద నిలబడటానికి ఎంతో చేసి ఉండి ఉండాల్సింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతో ఆలస్యం అయిపోయింది. దేశం చాలా కాలాన్ని పోగొట్టుకొంది. ఇంతలో, రెండు తరాలు వెళ్లిపోయాయి. ఈ కారణం గా, మనం కనీసం రెండు క్షణాలనైనా పోగొట్టుకోవడానికి ఆస్కారం లేదు" అని ఆయన అన్నారు.

నేను ధీరత్వం లోపించి మాట్లాడుతున్నాను అని మీకు అనిపించింది అంటే గనక, అలా ఎందుకు మాట్లాడుతున్నాను అంటే అది నేను కోరుకుంటున్నాను.. ఉత్తీర్ణులైన విద్యార్థులు "ఇదే మాదిరి గా స్వయంసమృద్ధియుత భారతదేశాన్ని ఆవిష్కరించడం కోసం ధీరత్వాన్ని కోల్పోవ్వాలి. స్వయంసమృద్ధియుత భారతదేశం అనేది సంపూర్ణమైనటువంటి స్వాతంత్ర్యాని కి మూల స్వరూపం. ఆ బిందువు వద్ద మనం ఎవరి పైనా ఆధారపడి ఉండకూడదు." అని ప్రధాన మంత్రి వివరించారు. స్వామి వివేకానంద మాటల ను ప్రధాన మంత్రి వల్లె వేస్తూ, స్వామి వివేకానందుల వారు అన్నారు కదా.. ప్రతి ఒక్క దేశం వద్ద ఇవ్వడానికంటూ ఒక సందేశం ఉంటుంది. పూర్తి చేయడానికి గాను ఒక మిశన్ ఉంటుంది. చేరుకోవడానికంటూ ఒక గమ్యం ఉంటుంది.. అని. ఒకవేళ మనం స్వయంసమృద్ధం కాలేకపోతే, అదు మన దేశం తన లక్ష్యాల ను ఎలా నెరవేర్చుకోగలదు. అది తన గమ్య స్థానాని కి ఎలా చేరుకోగలదు.. అని పేర్కొన్నారు.

అటల్ ఇనొవేశన్ మిశన్, పిఎమ్ రిసర్చ్ ఫెలో శిప్స్, ఇంకా జాతీయ విద్య విధానం వంటి కార్యక్రమాల ద్వారా ఒక సరికొత్త స్వభావాన్ని, నూతన అవకాశాల ను సృష్టించడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. వ్యాపారం చేయడం లో సౌలభ్యాన్ని వెరుగు వరచడం, విధానపరమైనటువంటి అడ్డంకుల ను తొలగించడం తాలూకు ఫలితాలు స్పష్టం గా కనిపిస్తున్నాయి అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం తాలూకు 75వ సంవత్సరం లో భారతదేశం లో 75 కు పైగా యూనికార్న్ లు, 50,000లకు పైచిలుకు స్టార్ట్-అప్స్ ఉన్నాయి అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. వీటిలో 10,000 వరకు గత 6 నెలల వ్యవధి లోనే ఆరంభం అయ్యాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచం లో రెండో అతి పెద్ద స్టార్ట్-అప్ హబ్ గా ఎదిగింది. అనేక స్టార్ట్-అప్స్ ఐఐటి ల యువత మొదలు పెట్టినవే. ప్రపంచం లో దేశం స్థితి ని మెరుగుపరచడం లో తోడ్పాటు ను అందించవలసింది విద్యార్థులే అని ప్రధాన మంత్రి తన అభిలాష ను వ్యక్తం చేశారు. "భారతదేశం లోని కంపెనీ లు, భారతదేశం తయారు చేసే ఉత్పత్తులు ప్రపంచ శ్రేణికి చెందినవి గా తయారు కావాలని భారతదేశం లో ఏ ఒక్కరు కోరుకోరు?!. ఐఐటి లను గురించి తెలిసిన వారు ఇక్కడి ప్రతిభ ను గురించి కూడా తెలుసుకొనే ఉంటారు. ఇక్కడి ఆచార్యుల కఠోర శ్రమ గురించి కూడా వారికి తెలిసే ఉంటుంది. ఈ ఐఐటి లకు చెందిన యువత తప్పక దీనిని నెరవేరుస్తారు అని వారు నమ్ముతారు" అని ఆయన అన్నారు.

సవాలు కు బదులు గా హాయి ని ఎంపిక చేసుకోవద్దు అంటూ ప్రధాన మంత్రి విద్యార్థుల కు సలహా ను ఇచ్చారు. "ఇలా ఎందుకు అంటున్నానంటే. మీరు కోరుకున్నా గాని, కోరుకోకపోయినా గాని, జీవనం లో సవాళ్ళు అనేవి తప్పవు. వాటి నుంచి పారిపోయే వారు ఆ సవాళ్ల బాధితులు గా మిగులుతారు. అదే మీరు గనక సవాళ్ళ ను గురించి వెదకుతూ ఉస్తూ పక్షం లో, అప్పుడు మీరే వేటగాడు అవుతారు. అనేదివి మీరు వేటాడేదవుతుంది" అని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి తన తరపు నుంచి వ్యక్తిగతం గా ఒక సలహా ను విద్యార్థుల కు ఇచ్చారు. అది ఏమిటి అంటే- విద్యార్థులు వారి లోపల సూక్ష్మ గ్రాహ్యత, కుతూహలం, కల్పనశీలత ఇంకా రచనాత్మకత.. వీటిని సజీవం గా అట్టిపెట్టుకోవాలి. ఇంకా వారు జీవనం తాలూకు సాంకేతికేతర అంశాల పట్ల సూక్ష్మ గ్రాహ్యత ను కలిగి ఉండాలి- అనేదే. "మీరు ఉల్లాసాన్ని, దయ ను పంచుకోవలసి వచ్చిందనుకోండి, అప్పుడు ఎటువంటి పాస్ వర్డ్ ను పెట్టుకోకండి. తెరచి ఉంచిన హృదయం తో జీవనం యొక్క ఆనందాన్ని అనుభూతి చెందండి.'' అని ఆయన చెప్పారు.

తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్..అదనంగా బియ్యం సేకరణ

హైదరాబాద్, డిసెంబర్ 28:వరి ధాన్యం కొనుగోలుపై తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో పెద్ద ఎత్తున పంట దిగుబడి వచ్చిందని, కేంద్రం సేకరించే ధాన్యాన్ని పెంచాలని ఇప్పటికే ప్రభుత్వం..కేంద్రాన్ని కోరింది. తాజాగా ఖరీఫ్ సీజన్ కు సంబంధించి అదనంగా బియ్యం సేకరించేందుకు కేంద్రం సిద్ధమైంది. తెలంగాణ నుంచి మరో 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించనున్నట్టు కేంద్రం వెల్లడించింది. దీనికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ సమాచారం ఇచ్చింది.

ప్రస్తుతం కేంద్రం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ నుంచి కేంద్రం మొత్తం 46 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించనుంది. తెలంగాణ ప్రభుత్వం 68.65 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించనుంది. ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు కేవలం 40 లక్షల మెట్రిక్ టన్నులను మాత్రమే కేంద్రం తీసుకుంటానని చెప్పింది. ప్రస్తుతం అదనంగా మరో 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించనుంది కేంద్రం. మొత్తం కలిసి 46 లక్షల మెట్రిక్ టన్నులను సేకరించనుంది.

ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు .. పోలీసులు , డాక్టర్ల మధ్య తోపులాట

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:నీట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ (నీట్)పెట్టి కౌన్సెలింగ్ నిర్వహించకపోవడం దారుణమని రెసిడెంట్ డాక్టర్లు సేవలను నిలిపివేసి నిరసనలు చేపట్టారు. దాంతో ఢిల్లీలో వైద్యుల ఆందోళన రెండో రోజుకి చేరింది. పోలీసులు, డాక్టర్ల మధ్య తోపులాట జరిగింది. సుప్రీంకోర్టుకి ర్యాలీగా బయలుదేరి వెళుతున్న రెసిడెంట్ డాక్టర్లను పోలీసులు సఫ్దర్ జంగ్ హాస్పటల్ వద్ద నిలిపివేశారు. ఆసుపత్రి ప్రధాన ద్వారాలన్నింటినీ పోలీసులు మూసేశారు. గత రాత్రి పోలీసులు తమపై దాడికి దిగారని కొందరు రెసిడెంట్ డాక్టర్లు ఆరోపించారు. అలాంటిదేమీ లేదని పోలీసులు చెబుతున్నా.. రెండు వర్గాల మధ్య జరిగిన తోపులాటకు సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి.రెసిడెంట్ డాక్టర్లంతా అక్రమంగా గుమిగూడారని, అందుకే అదుపులోకి తీసుకోవాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు. ప్రధాన దారులన్నింటినీ బ్లాక్ చేశారని చెప్పారు. కేసులేవీ పెట్టకుండా అందరినీ విడిచిపెట్టామని వెల్లడించారు. ఇవాళ ఎట్టిపరిస్థితుల్లోనూ సఫ్దర్ జంగ్ ఆసుపత్రిని దాటి వారిని వెళ్లనివ్వబోమని తేల్చి చెప్పారు. క్యాంపస్ లోనే ఆపేస్తామన్నారు. సఫ్దర్ జంగ్ ఆసుపత్రితో పాటు లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్, లోక్ నాయక్ జయ ప్రకాశ్ నారాయణ్ హాస్పిటల్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ హాస్పిటల్, గోవింద్ బల్లభ్ పంత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లలో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. వైద్యుల ధర్నాతో ఇవాళ చికిత్స చేయించుకోవాల్సి ఉన్న వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఆసుపత్రులే కాకుండా చాచా నెహ్రూ ఆసుపత్రిలోనూ సేవలను నిలిపేయాల్సిందిగా రెసిడెంట్ డాక్టర్ల సంఘానికి ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఫోర్డా) పిలుపునిచ్చింది.

బీజేపీ సీఎంతో టీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ..

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మైతో మల్కాజ్‌గిరి టీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు భేటీ అయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలసి బెంగళూరులో సీఎం బొమ్మైని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మర్యాదపూర్వకంగా కర్ణాటక సీఎం బసవరాజ బొమ్మైని కలిసినట్లు తెలిపారు. అయితే బీజేపీ ముఖ్యమంత్రితో టీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ కావడం ఆసక్తికరంగా మారింది.

తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే అంత శత్రుత్వం ఉంది. అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం టీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపిస్తోంది. గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ ఉన్నట్లుగా వీరి మధ్య ఒప్పందం ఉందంటూ హస్తం నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి.. ఇప్పుడు బీజేపీ సీఎంతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సోషల్ మీడియా పోస్టుపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు.

ఏడేళ్లలో బీజేపీ చేసిందేమీ లేదు : కడియం శ్రీహరి

హైదరాబాద్, డిసెంబర్ 28:టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏడేళ్లలో కేంద్రంలోని బీజేపీ ఏం అభివృద్ధి సాధించిందలేదని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు బ్యాంకులను నాశనం చేశారని ఆరోపించారు. ప్రగతి అంటే ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మడమేనా అని ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి బడా వ్యాపారులు తీసుకున్న రుణాలను మాఫీ చేశారని పేర్కొన్నారు. కనీసం విభజన హామీలు కూడా నెరవేర్చలేకపోయినా రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు ఎగిరెగిరి పడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏడేళ్లుగా ఏం

ఢిల్లీలో ఎల్లో అలర్ట్ ప్రకటించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:దేశ రాజధానిలో ఒమైక్రాన్ కేసులు పెరుగుతుండటంతో వైరస్ మరింత విస్తరించకుండా ఢిల్లీ సర్కార్ 'ఎల్లో అలర్ట్' ప్రకటించింది. వరుసగా రెండు రోజులుగా కోవిడ్ పాజిటివిటీ రేటు 0.5 శాతానికి పైనే ఉంటోందని, దీంతో లెవల్-1 (ఎల్లో అలర్ట్) క్రమానుగతి ప్రతిస్పందన కార్యాచరణ ప్రణాళికను అమలులోకి తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మంగళవారంనాడు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో ఆదేశాలను త్వరలోనే విడుదల చేస్తామని చెప్పారు. అధికారులతో సమీక్ష అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఇన్‌ఫెక్షన్ కేసుల సంఖ్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గతంతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువగా ప్రభుత్వం సన్నద్ధతతో ఉందని చెప్పారు. ఢిల్లీ ప్రజలు మాస్క్‌లు ధరించడం, సామాజిక దూరం పాటించడం వంటి కోవిడ్ ప్రోటోకాల్స్‌ను తూ.చ. తప్పకుండా పాటించాలని సూచించారు.

బ్రెజిల్‌ని ముంచెత్తిన వరదల- 18మంది మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:బ్రెజిల్ దేశాన్ని వరదలు ముంచెత్తాయి.దాంతో లక్షలాది, వేలాది మంది నిరాశ్రులయ్యారు. పలు పట్టణాలు వరదనీటిలో మునిగిపోయాయి. పలుచోట్ల ఆనకట్టలు తెగిపోయాయి. భారీ వర్షాలతో వరదలు రావడంతో బహియా ప్రాంతంలో నివసిస్తున్న 4,30,000మందికి పైగా ప్రజలు ఇక్కట్లకి గురయ్యారు. ఈ వరదల కారణంగా 18మంది ప్రాణాలు కోల్పోయారు. 286మంది తీవ్రంగా గాయపడ్డారు. వరదలకి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బ్రెజిల్ మంత్రి జోవా రోమా మీడియాతో మాట్లాడుతూ.. వరదల బాధితులకు సహాయం చేయడానికి దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ 90 మందికి పైగా వైద్యులను బహియాకు మోహరించనుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వరదలు పొటెత్తాయి.

ప్రస్తుతం వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి, ప్రజలను వారి ఇళ్లపై నుండి, పడవలతో బయటకు తీసుకురావడానికి చర్యలను ముమ్మరం చేశామన్నారు. బహియా గవర్నర్ రుయి కోస్టా ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించారు. ఆహారం, పరుపులు, వెచ్చని దుస్తులు పంపిణీ చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల ధాటికి డ్యాములల్లో భారీగా వరద నీరు చేరుతోంది. ఈ క్రమంలోనే ఈ నెల 26న, ఈశాన్య బ్రెజిల్‌లో రెండు డ్యామ్‌లు దెబ్బతిన్నాయి. డ్యాముల దిగువ ప్రాంతాల్లో వరదలు సంభవించే అవకాశం ఉండటంతో ఇప్పటికే ప్రజలు అక్కడి ప్రాంతాలను విడిచి వెళ్లారు. రాబోయే 24 గంటల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే అనేక ప్రాంతాలు నీట మునిగి ఉండగా, మళ్లీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనాలు ప్రజల్లో భయాందోళనలు పెంచాయి. బహియాలో సుమారు 50 మిల్లీమీటర్ల నుంచి 100 మిల్లీమీటర్ల వరకు కురిసే అవకాశం అధికారులు తెలిపారు. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని బ్రెజిల్ వాతావరణ, ప్రకృతి వైపరీత్యాల పర్యవేక్షణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

పొగాకు ఉత్పత్తుల డెన్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి : నలుగురు అరెస్ట్

వరంగల్ , డిసెంబర్ 28:: తెలంగాణ సర్కార్ నిషేధించిన గుట్కా, పొగాకు ఉత్పత్తుల దందాను కొనసాగిస్తున్న పేరుమోసిన స్మగ్లర్ బండారాన్ని వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బట్టబయలు చేశారు. నెలకు ఏడేనిమిది మార్లు తన స్విఫ్ట్ డిజైర్ లో బీదర్ కు వెళ్లి నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు కలిగిన 15 బ్యాగుల సరుకును అక్రమంగా తీసుకొస్తూ, పెద్ద ఎత్తున సొమ్ము చేసుకోంటున్నాడు. అదీ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే నిషేధిత ఉత్పతుల డెన్ ఏర్పాటు చేసి, యద్దేచ్ఛగా, నిరాటంకంగా పోలీసుల కళ్ళు గప్పి, జోరుగా వ్యాపారం సాగిస్తూ ప్రభుత్వ నిర్ణయానికి తూట్లు పొడుస్తున్నాడు. కొన్నేళ్లుగా తన అక్రమ వ్యాపారాన్ని నర్సంపేట పట్టణంలోనే కాక, చుట్టుపక్కల గ్రామాలతో పాటు, మహబూబాబాద్ జిల్లాలోని ప్రాంతాలతో పాటు వరంగల్ నగరం లోనూ గుట్కా, పొగాకు ఉత్పత్తులను గుట్టుగా విక్రయిస్తూ పోలీసులకు సవాలుగా నిలిచిన గుట్కా స్మగ్లర్ బండారాన్ని ఎట్టకేలకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కనిపెట్టి కట్టడి చేశారు. వరంగల్ అడిషనల్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ పర్యవేక్షణలో, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ జీ నేతృత్వంలో దాడి చేశారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోని నిషేధిత ఉత్పత్తుల డెన్ పై దాడి చేసి 14 లక్షల 17 వేల రూపాయల విలువ జేసే సరుకును స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్రమ రవాణా దిగుమతికి ఉపయోగించే స్విఫ్ట్ డిజైర్, రెండు టాటా ఎస్ ట్రాలీలు, ఒక స్మార్ట్ ఫోన్ ను సీజ్ చేశారు.

పెద్ద ఎత్తున నిషేధిత పోగాకు ఉత్పత్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొన్నారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు కిలాడీలు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చేస్తున్నారు. 27 సంచుల అంబర్ పొగాకు సంచులు, రెండు ఆర్ ఆర్ బ్యాగ్స్, 195 ప్యాకెట్ల జెకె జర్దా, 35 ప్యాకెట్ల అంబర్ ప్యాకేట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. స్విఫ్ట్ డిజైర్ (ఎపి 36 ఏ జెడ్ 7388) టాటా ఎస్ ఆటో ట్రాలీ (ఎపి26 టి 4461, టీఎస్ 26 టి 5834) లను సీజ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని సాయి నగర్ కు చెందిన పుల్లూరి జితేందర్ ఇంటిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. గుట్కా స్మగ్లర్ జితేందర్ పై 4 కేసులు నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఒక కేసు మట్టెవాడ పోలీస్ స్టేషన్ల లో నమోదయ్యాయి. జితేందర్, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడకు చెందిన వలుపదాసు శ్రీనివాస్, వలుపదాసు వెంకట నారాయణ, వలుపదాసు సాంబశివుడులను అరెస్ట్ చేశారు. మహబూబాబాద్ కు రత్న శేఖర్, కంబాలపల్లికి చెందిన డ్రైవర్ మహేష్, బీదర్ కు చెందిన అహ్మద్ లు పరారీలో ఉన్నారు. తదుపరి చర్యల కోసం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును నర్సంపేట పోలీసులకు అప్పగించారు.

భారత్‌లో మరో రెండు టీకాలకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:న్యూఢిల్లీ: కరోనా ఒమిక్రాన్ వేరియంట్ ఆందోళన కలిగిస్తున్న తరుణంలో.. కేంద్ర ప్రభుత్వానికి చెందిన నిపుణుల కమిటీ అత్యవసరంగా రెండు కొత్త టీకాలు, ఒక కొత్త ఔషధానికి అనుమతులకు సిఫారసు చేసింది. టీకాలు రెండూ వ్యాధి నుంచి ముందస్తు రక్షణ ఇచ్చేవి. ఇక నోటి ద్వారా తీసుకునే మోల్నుపిరావిర్ ఔషధం మాత్రం.. కరోనా చికిత్సలో మంచి ఫలితాలను ఇస్తున్నట్టు ఇప్పటికే పరిశోధనల్లో వెల్లడైంది. సిరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా దరఖాస్తు చేసుకున్న కొవోవ్యాక్స్ కూడా కీలకమైనదే. పరిశోధనల్లో ఈ వ్యాక్సిన్ సమర్థతపై సానుకూల ఫలితాలున్నాయి.

12 ఏళ్లకు పైబడిన వారికి ఇప్పటివరకు క్యాడిలాకు చెందిన జైకోవ్ డీ వ్యాక్సిన్ కే అనుమతి ఉండగా, భారత్ బయోటెక్ కు చెందిన కొవాగ్జిన్ కు అత్యవసర అనుమతి లభించింది. ఇప్పుడు కోవోవ్యాక్స్, బయోలాజికల్ ఈకి చెందిన కార్బేవ్యాక్స్ కు అనుమతి ఇవ్వాలంటూ కేంద్ర ఔషధ నియంత్రణ మండలి పరిధిలోని నిపుణుల కమిటీ (ఎస్ఈసీ) భారత ఔషధ నియంత్రణ మండలికి సూచించింది. దీనిపై ఔషధ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకోనుంది.

ఇందులో కోవోవ్యాక్స్ కు ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం కూడా ఉంది. ఫిలిప్పీన్స్ లోనూ దీనికి సిరమ్ ఇనిస్టిట్యూట్ అనుమతి తీసుకుంది. ఇండోనేషియాకు 2 కోట్ల డోసులను ఎగుమతి కూడా చేసింది. మోల్నుపిరావిర్ ఔషధాన్ని కరోనా వైరస్ పాజిటివ్ వచ్చిన వారికి 5 రోజుల డోసేజ్ గా ఇవ్వాలని నిపుణులు సూచించినట్లు తెలుస్తోంది. ఆక్సిజన్ స్థాయిలు 93 కు పైన ఉన్న వారికే ఈ ఔషధాన్ని సిఫారసు చేయనున్నారు. ఆరంభంలో ఇవ్వడం వల్ల వైరస్ విస్తరణను బలంగా అడ్డుకుంటున్నట్టు పరిశోధనల్లో గుర్తించారు. దేశీయంగా 8 ఫార్మా కంపెనీలు ఈ ఔషధాన్ని తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

బిజెపిలో చేరిన మాజీ క్రికెటర్ దినేష్ మోంగియా

చండీగఢ్, డిసెంబర్ 28:: మాజీ క్రికెటర్ దినేష్ మోంగియా

పౌర హక్కుల పరిరక్షణ యోధుడు డెస్మండ్ టుటు

(26 డిసెంబర్ 2021న కన్నుమూసిన నోబెల్ శాంతి పురస్కార గ్రహీత ఆర్చిబిషప్ 'డెస్మండ్ టుటు'కు అక్షర నివాళిగా)

07 అక్టోబర్ 1931న క్లెర్క్స్‌డోర్ప్, దక్షిణ ఆఫ్రికాలోని నిరుపేద కుటుంబంలో 'డెస్మండ్ పిలో టుటు' జన్మించారు. జొహెనెస్‌బర్గ్ బంటు పాఠశాల, ప్రీటన్ బంటూ కళాశాలల్లో చదివి 1954లో దక్షిణ ఆఫ్రికా యూనివర్సిటీలో డిగ్రీ పొందారు. ఉపాధ్యాయుడిగా శిక్షణ పొందిన టుటు 1951-55 మధ్య కాలేజీలో బోధన వృత్తిని కూడా చేపట్టారు. 1062లో ఇంగ్లాండ్‌లోని లండన్ కింగ్స్ కాలేజీలో థియాలజీ విద్యను అభ్యసించారు. 1966లో దక్షిణ ఆఫ్రికాకు చేరిన టుటు 'ఫెడరల్ థియోలాజికల్ సెమినరీ'తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల్లో బోధన చేశారు. 1972లో లండన్ 'థియోలాజికల్ ఎడ్యుకేషన్ ఫండ్' డైరెక్టర్‌గా, 1975లో ప్రథమ 'సెయింట్ మేరీ కాథెడ్రల్' డీన్‌గా, 'లెసోతో బిషప్'గా సేవలు అందించారు. 1978-85 మధ్య దక్షిణ ఆఫ్రికా చర్చిల కౌన్సిల్‌కు జనరల్ సెక్రటరీగా పని చేస్తూ జాతి వర్ణ వర్గ వివక్ష వ్యతిరేకంగా శ్వేత జాతి మైనారిటీ విరోధ శాంతియుత ఉద్యమాలతో నిరసన గళాన్ని పెంచుతూ తీవ్ర పోరాటం చేశారు. 1985లో బిషప్ ఆఫ్ జొహనెస్‌బర్గ్‌గా, 1986లో కేప్ టౌన్ ఆర్చ్‌బిషప్‌గా ఉన్నత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తొలిసారిగా మహిళా ప్రీస్ట్‌లను నియమించి ప్రేరణగా నిలిచారు. 1986లో 'ఆల్ ఆఫ్రికా కాన్ఫరెన్స్ ఆఫ్ చర్చెస్' అధ్యక్షుడిగా, 1990 తరువాత నెల్సన్ మండేలాతో చేయి కలిపి జాతి వివక్ష ఉద్యమాలను నడిపారు. 1994లో ఏర్పడిన మండేలా సంకీర్ణ ప్రభుత్వంలో 'ట్రుత్ అండ్ రికన్సిలియేషన్ కమిషన్' చైర్మన్‌గా మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల న్యాయం అందించారు. డెస్మండ్ టుటు సేవలు 'గే రైట్స్', ఇజ్రాయిలీ-పాలస్టీనియన్ సంక్షోభం, ఇరాక్ వార్‌ను వ్యతిరేకించడం లాంటి అంతర్జాతీయ సమాజాభివృద్ధికి కూడా కృషి చేశారు. దాదాపు ఆరు దశాబ్ద కాలం ప్రజా జీవనం అనంతరం 2010లో ప్రజా పోరాటం నుంచి విరమించుకొని విరామం తీసుకున్నారు.

డెస్మండ్ టుటు నమ్మిన విలువలు:

ప్రజలందరికీ సమాన మానవ హక్కులు ఉండాలనే లక్ష్యంతో పోరాడుతూ జీవితాన్ని ధార పోశారు. దక్షిణాఫ్రికా పాస్‌పోర్ట్ నియమాలు రద్దు చేయాలని ఉద్యమించారు. అందరికీ ఒకే రకమైన విద్య పొందే హక్కు ఉంటుందని నమ్మి ప్రచారం చేశారు. దక్షిణాఫ్రికా అభాగ్యులను శ్వేత జాతి సమాజానికి అమానవీయ వ్యక్తిగత సేవలకు వినియోగించడాన్ని గట్టిగా వ్యతిరేకించారు. డెస్మండ్ టుటు అవిశ్రాంత పోరాటం ఫలితంగా నేడు 80 శాతం ఆఫ్రికన్‌లు పలు ఉన్నత స్థానాల్లో ఉండడం విశేషం.

డెస్మండ్ టుటు పురస్కారాలు:

అసాధారణ జీవనశైలితో టుటు సాధించిన విజయాలను గుర్తించిన అంతర్జాతీయ సమాజం పలు అత్యుత్తమ పురస్కారాలను ప్రదానం చేసింది. తన జీవితకాలంలో 100 వరకు గౌరవ పట్టాలు/డాక్టరేట్లు, నోబెల్ శాంతి బహుమతి-1984, గాంధీ పీస్ ప్రైజ్, హుమానిటేరియన్ ఆల్బర్ట్ స్వైజర్ ప్రైజ్, పీసెమ్ ఇన్ టెర్రిస్ ఆవార్డు-1987, అమెరికన్ గోల్డ్ ప్లేట్ ఆవార్డు-2003, టెంప్లెటాన్ ప్రైజ్-2013, ఆర్డర్ ఆఫ్ ది కంపేనియన్స్ ఆఫ్ హానర్-2015, వెనెరబుల్ ఆర్డర్ ఆఫ్ హానర్-2017, ఇల్లీనాయిస్‌లో 13 మే రోజున 'డెస్మండ్ టుటు డే' నిర్వహించడం లాంటి అనేక పురస్కారాలను పొందారు.

డెస్మండ్ టుటు రచనలు:

డెస్మండ్ టుటు రచనల్లో ప్రధానమైనవిగా ఏడు సెర్మన్స్ కలెక్షన్స్ ఉన్నాయి. టుటు ఇతర రచనల్లో వర్డ్స్ ఆఫ్ డెస్మండ్ టుటు, వర్షిప్పింగ్ చర్చ్ ఇన్ ఆఫ్రికా, క్రైయింగ్ ఇన్ ది వైల్డర్‌నెస్, హోప్ అండ్ సఫరింగ్, రేయిన్‌బో పీపుల్ ఆఫ్ గాడ్, గాడ్ హైజ్ ఏ డ్రీమ్, బుక్ ఆఫ్ ఫర్గివింగ్, ఎసెన్సియల్స్ ఆఫ్ టుటు, బుక్ ఆఫ్ జోయ్, ఆఫ్రికన్ ప్లేయర్‌బుక్, డెస్మండ్ అండ్ ది మీన్ వర్డ్, నో ఫ్యూచర్ విత్‌అవుట్ ఫర్గివ్‌నెస్ లాంటి అమూల్యమైన సాహిత్య రచనలు ఉన్నాయి.

26 డిసెంబర్ 2021 రోజున డెస్మండ్ టుటు 90వ ఏట కాన్సర్ వ్యాధితో పోరాటంలో ఓడిపోయి తుది శ్వాస విడిచి విశ్వ మానవాళిని దుఃఖసాగరంలో ముంచారు. డెస్మండ్ టుటు జీవితకాలంలో ఆర్చిబిషప్‌గా, థియోలాజియన్‌గా, సంఘ సేవకుడిగా, పౌర హక్కుల పరిరక్షకుడిగా, ఉత్తమ ఉపాధ్యాయుడిగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞను పరిచయం చేశారు. జాతి వివక్ష అణిచివేతలు, హింసలు, అన్యాయాలు, అసమానతలకు బద్ద విరోధిలా జీవితాంతం శ్రమించిన టుటు జీవితం నేటి యువతకు, నలుపు తెలుపు పౌరసమాజానికి ఆదర్శప్రాయం,అభినందనీయమ, అనుసరణీయం. పేదరిక కుటుంబంలో జన్మించిన టుటు జీవితంలో అసాధారణ అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదలతో ఎదిగి, మానవ హక్కుల పక్షపాతి, అత్యుత్తమ మేధావి, అసమాన్య దేశభక్తుడిగా ప్రపంచానికి అనితరసాధ్య సేవలందించిన అజాతశత్రువు డెస్మండ్ టుటు జీవనగమనం మనకు దారి దీపం కావాలని, వారి ఆశయాలు మనకు మార్గనిర్దేశనం చేయాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జనవరి 3న జెడ్పి సర్వసభ్య సమావేశం...!!

సంగారెడ్డి, డిసెంబర్ 28 (నేటినిజం ప్రతినిధి) జనవరి 3, 2022 న సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.హెచ్. ఎల్లయ్య సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

జనవరి 3న ఉదయం 11 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి మంజుశ్రీ జైపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు.

జిల్లా అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమావేశానికి హాజరుకావాలన్నారు. గౌరవ సభ్యులు అందరూ నిర్ణీత సమయంలోగా సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

నెలాఖరు వరకు ఎంప్లాయిమెంట్ కార్డులు రెన్యూవల్ చేసుకోగలరు.

మెదక్, డిసెంబర్ 28 (నేటినిజం ప్రతినిధి)ఎంప్లాయిమెంట్ కార్డులను ఈ నెలాఖరు వరకు రెన్యూవల్ చేసుకోవలసిందిగా జిల్లా ఉపాధి కల్పనాధికారి విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకే ఎంప్లాయిమెంట్ కార్డు కలిగి వివిధ కారణాలచేత సకాలంలో రెన్యూవల్ చేసుకోలేని అభ్యర్థులకు ప్రభుత్వం ఈ సదవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. 45 సంవత్సరాలలోపు వయస్సు గల ఎంప్లాయిమెంట్ కార్డు కలిగిన అభ్యర్థులు Telangana.gov.in ని వెబ్ సైట్ లో ఎంప్లాయిమెంట్ కార్డు, కులము, ఆధార్, విద్యార్థ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో కార్డు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.

నీట్ - పీజీ కౌన్సెలింగ్‌పై ప్రధాని మోడీకి - సీఎం కేజ్రీవాల్ లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:నీట్-పీజీ కౌన్సెలింగ్‌ను వేగవంతం చేయాలనే డిమాండ్‌పై రెసిడెంట్ వైద్యులు నిరసన చేపట్టారు. ఈ మేరకు నిన్న చేపట్టిన నిరసనలో జరిగిన పోలీసు దాడిని ఖండించారు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్. త్వరలో ఈ సమస్యకి పరిష్కారాన్ని చూపాలని కేజ్రీవాల్ , ప్రధాని మంత్రి మోడీకి లేఖ రాశారు .. నీట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ (నీట్)పెట్టి కౌన్సెలింగ్ నిర్వహించకపోవడం దారుణమని రెసిడెంట్ డాక్టర్లు సేవలను నిలిపివేసి నిరసనలు చేపట్టారు. దాంతో ఢిల్లీలో వైద్యుల ఆందోళన రెండో రోజుకి చేరింది. పోలీసులు, డాక్టర్ల మధ్య తోపులాట జరిగింది. సుప్రీంకోర్టుకి ర్యాలీగా బయలుదేరి వెళ్తున్న రెసిడెంట్ డాక్టర్లను పోలీసులు సఫర్ జంగ్ హాస్పటల్ వద్ద నిలిపివేశారు. ఆసుపత్రి ప్రధాన ద్వారాలన్నింటినీ పోలీసులు మూసేశారు. గత రాత్రి పోలీసులు తమపై దాడికి దిగారని కొందరు రెసిడెంట్ డాక్టర్లు ఆరోపించారు. అలాంటిదేమీ లేదని పోలీసులు చెబుతున్నా.. రెండు వర్గాల మధ్య జరిగిన తోపులాటకు సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ , మోడీకి లేఖ రాశారు.

ప్రత్యేక హోదాపై మాట్లాడాలి : తమ్మినేని సీతారాం

అమరావతి, డిసెంబర్ 28:ప్రజాగ్రహా సభలో రైల్వే జోన్, ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ గురించి మాట్లాడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ? ఏపీలో బీజేపీ తీరుపై మండిపడ్డారు. రాష్ట్ర నాయకులంతా మోదీతో, నిర్మలా సీతారామన్ తో మాట్లాడాలన్నారు. రాజకీయ పార్టీలకు ఎజెండా ప్రాధాన్యతలుంటాయని, సభలు పెట్టుకోవడంలో తప్పులేదని, అదేసమయంలో స్టీల్ ప్లాంట్ ఉద్యమనేతగా అడుగుతున్నా చెప్పండి.. నాడు జైళ్ళలో పెట్టారు. ఏవ్యక్తి, పార్టీలను, వ్యవస్థలను కించపరచాలనే ఉద్యేశం కాదన్నారు. ప్రధానమైన సమస్యలు వదిలి ప్రజల్ని తప్పు దోవ పట్టించొద్దన్నారు. ఏ కారణాలతో చేయలేక పోయారో బీజేపీ నేతలు ఏపీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజాగ్రహా సభలో విశాఖ స్టీల్ ప్లాంట్ గూర్చి చెప్పాలన్నారు. విద్యార్థి నాయకుడిగా పనిచేసిన నా గుండె రగిలిపోతుందన్నారు. ఎందరో సమర యోధులు స్టీల్ ప్లాంట్ కోసం అమరులయ్యారని, మహనీయుల త్యాగాలు ప్రైవేటైజ్ చేయటానికా సభ అని అన్నారు.

గ్రామ ఉజాలా పథకం కింద 50 లక్షల ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేసి సరికొత్త మైలురాయి చేరుకున్న సిఈఎస్ఎల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:గ్రామ ఉజాలా పథకం కింద 50 లక్షల ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేసి కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సిఈఎస్ఎల్) యాజమాన్యంలో పూర్తి అనుబంధ సంస్థగా పనిచేస్తున్న కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సిఈఎస్ఎల్) సరికొత్త మైలురాయిని చేరుకుంది.

బీహార్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక మరియు తెలంగాణ రాష్ట్రాల గ్రామీణ గృహాలలో గ్రామ ఉజాలా పథకం అమలు జరుగుతోంది.

కేంద్ర విద్యుత్ మరియు నూతన పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్కే సింగ్ సమర్థ నాయకత్వంలో సిఈఎస్ఎల్ ఈ సంవత్సరం మార్చిలో గ్రామీణ ప్రాంతాలలో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఒకే రోజులో 10 లక్షల బల్బులను సిఈఎస్ఎల్ పంపిణీ చేసింది.

పని చేస్తున్న సాధారణ బల్బులకు బదులుగా ఒక్క బల్బుకు 10 రూపాయలు తీసుకుని 3 సంవత్సరాల గ్యారంటీతో అధిక నాణ్యత గల 7-వాట్ మరియు 12-వాట్ల ఎల్ఈడీబల్బులను సిఈఎస్ఎల్ అందిస్తోంది. ప్రతి కుటుంబం గరిష్టంగా 5 బల్బులను మార్చుకోవచ్చు. పంపిణీ ఫలితంగా పథకం అమలు జరుగుతున్న రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి 250 కోట్ల రూపాయల ఖర్చు తగ్గడంతోపాటు 71,99,68,373.28 యూనిట్ల ఇంధన ఆదా జరిగింది. ఈ పథకం 2022 మార్చి 31 వరకు అమలు జరుగుతుంది.

గ్రామీణ ప్రాంతాల పర్యావరణ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తున్నామని సిఈఎస్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్,సీఈఓ ఈ సందర్భంగా మాట్లాడిన సిఈఎస్ఎల్ శ్రీమతి మహువా ఆచార్య తెలిపారు. కేంద్ర మంత్రి శ్రీ ఆర్ కే సింగ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పథకాన్ని అయిదు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని అన్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించి గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో ప్రాజెక్ట్ క్రోర్ అమలు జరుగుతున్నదని వివరించారు. ప్రాజెక్ట్ క్రోర్ పూర్తయిన తర్వాత పథకాన్ని ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తామని వివరించారు.

షైన్ కార్యక్రమం కింద బల్బుల పంపిణీలో సిఈఎస్ఎల్ కు సి-క్వెస్ట్ కాపిటల్ సహకారం అందిస్తోంది.

రెండు సంస్థల మధ్య కుదిరిన అవగాహన పట్ల సి-క్వెస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కెన్ న్యూకోంబ్ హర్షం వ్యక్తం చేశారు. కర్బనాన్ని ఆర్థిక వనరుగా పరిగణించడం వల్ల భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంధన వినియోగ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. 50 లక్షల మైలురాయిని చేరుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ క్రింద ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యంతో జాయింట్ వెంచర్ గా ఏర్పాటైన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థగా సిఈఎస్ఎల్ పనిచేస్తోంది. స్వచ్ఛమైన, సరసమైన మరియు నమ్మదగిన ఇంధనాన్ని సరఫరా చేయాలన్న లక్ష్యంతో సిఈఎస్ఎల్ పనిచేస్తోంది.

పునరుత్పాదక శక్తి, విద్యుత్ చలనశీలత మరియు వాతావరణ మార్పుల అంశాలతో ముడిపడి ఉన్న ఇంధన వనరుల సమస్యల పరిష్కారానికి పరిష్కారాలపై సిఈఎస్ఎల్ కృషి చేస్తోంది. భారతదేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి బ్యాటరీతో నడిచే ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వాహన డిజైన్ వ్యాపార నమూనాలు ప్రారంభించేందుకు కూడా సిఈఎస్ఎల్ సహకరిస్తుంది. పొదుపు రాయితీ మరియు వాణిజ్య మూలధనం, కార్బన ఆర్థిక సహకారం ఫైనాన్స్ మరియు గ్రాంట్ల రూపంలో ప్రత్యేకమైన వ్యాపార నమూనాలు ఉపయోగించడం, సమస్యల పరిష్కారం ద్వారా వాణిజ్య ఉత్పత్తులను ప్రోత్సహించడానికి సిఈఎస్ఎల్ తగు చర్యలను రూపొందించి అమలు చేస్తోంది.

మూడేళ్లు పదుకొని ఇప్పుడు హుడావుడి : ఈటల

హైదరాబాద్, డిసెంబర్ 28:కేసీఆర్ నేను రాజును నాకే అన్నీ తెలుసు.. నేను చెప్పిందే చేయాలి అని హుకుం జారీ చేస్తున్నారని, 3 సంవత్సరాలు కుంభ కర్ణుడిలా పడుకొని పట్టించుకోకుండా ఇప్పుడు హడావుడి చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఇవాళ సూర్యాపేటలో తెలంగాణ ప్రాంత శిక్షణ తరగతుల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో 124, 2018 లో రాష్ట్రపతి ఉత్తర్వులు వచ్చాయని, స్థానికత ఆధారంగా 3 సంవత్సరాల్లో బదిలీలు చేయాలని కోరారు. కానీ 3 సంవత్సరాలు ఫామ్ హౌస్, ప్రగతి భవన్ కి పరిమితమై.. ఉద్యోగ, టీచర్ల సంఘాలతో చర్చలు జరపకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండి కేసీఆర్ ఇప్పుడు పరుగులు పెడుతున్నారన్నారు. జీవో 317 ఉద్యోగుల, టీచర్లకు కునుకు లేకుండా చేసిందని, వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. చిక్కుముడులు, అపోహలు, అనుమానాలన్నీ నివృత్తి జరిగేలా చర్చలు జరపాలన్నారు. అప్పటివరకు ఈ ప్రక్రియ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని ఆయన అన్నారు. కేసీఆర్ ఉద్యమంలో చెప్పినవి.. సీఎం అయ్యాక మర్చిపోయారా ? అని ఆయన ప్రశ్నించారు.

ఈశాన్య రాష్ట్రాలలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అమలు చేయాల్సిన చర్యలపై వ్యవసాయ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో చర్చించిన కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:అస్సాం తో సహా ఈశాన్య రాష్ట్రాల్లో వ్యవసాయ రంగ అభివృద్ధికి అమలు చేయాల్సిన చర్యలపై వసాయ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కేంద్ర ఆయుష్, రేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ శ్రీ సర్బానంద సోనోవాల్ ఆదివారం చర్చలు జరిపారు. వ్యవసాయ ఆధారిత వృద్ధి సాధించడానికి గల అవకాశాలను మంత్రి సమావేశంలో చర్చించారు.

ాయ విధానాలు, వీటి వల్ల కలుగుతున్న ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను నిపుణుల బృందం మంత్రికి వివరించింది. సాంప్రదాయ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయ విధానాలకు సంబంధించిన వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. వీటివల్ల ప్రాంత సుస్థిర అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి సాధించడానికి గల అవకాశాలను చర్చించి అంచనా వేశారు. ప్రాంత పర్యావరణ, ఆర్థిక అంశాలను పరిరక్షించే విధంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సాధించేందుకు చర్యలు అమలు చేయాలని సమావేశంలో నిపుణులు స్పష్టం చేశారు. నిపుణుల బృందానికి అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ బిద్యుత్ దేకా నేతృత్వం వహించారు.వివిధ అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయ విధానాలపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని నిపుణులను కోరారు. నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. అత్యున్నత స్థాయిలో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునేందుకు ఈ నివేదిక ఉపకరించాలని మంత్రి అన్నారు. అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ నివేదికను రూపొందిస్తుంది. ఈశాన్య ప్రాంతంలో అమలు జరుగుతున్న సాంప్రదాయ వ్యవసాయ విధానాలు, సేంద్రియ విధానంలో వ్యవసాయం సాగించి విజయం వ్యవసాఅన్నారు.

ఆధునిక సాంకేతిక విధానాలను అనుసరించి ఈశాన్య ప్రాంత రైతులు ప్రయోజనం పొందడానికి కృషి చేయాలని శ్రీ సోనోవాల్ అన్నారు. ఈశాన్య ప్రాంతంలో వ్యవసాయ రంగం సుస్థిర అభివృద్ధిని సాధించాలని ఆయన పేర్కొన్నారు. సమగ్ర సుస్థిర అభివృద్ధిని సాధించేందుకు సాంప్రదాయ విధానాలకు ఆధునిక సాంకేతిక అంశాలను జోడించాలని శ్రీ సోనోవాల్ అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రాంత రైతుల ఆర్థిక వృద్ధి సాధించేలా వ్యవసాయ కార్యక్రమాలు సాగాలని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఆయుష్ ఆధారిత పరిశ్రమలో భాగస్వాములు కావాలని ఆయన రైతులను కోరారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారని, ఈశాన్య ప్రాంతం అభివృద్ధి సాదిస్తుందని శ్రీ సోనోవాల్ అన్నారు.

అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎక్స్‌టర్నల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్. పికె పాఠక్, విశ్వవిద్యాలయం రిసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సైకియా, వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ కె. పాఠక్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. పాఠక్, నల్బరీకి ప్రాంతానికి చెందిన సహజ రైతు జయంత్ మల్ల బుజర్బరువా, మీర్జానుంచి సేంద్రియ రైతు బన్మాలి చౌదరి మరియు టెటెలియా ఆగ్రో ఆర్గానిక్ ప్రొడ్యూసర్స్ సాంకేతిక సలహాదారు కృష్ణ సైకియా తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆ వాహనాలు ఎక్కడ కనిపించినా సీజ్ చేయండి.. కీలక ఆదేశాలు

అమరావతి, డిసెంబర్ 28: అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో గుర్తించిన వాహనాలను సీజ్ చేయాలని రవాణా శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇతర రాష్ట్రాల వాహనాల పేరిట జిల్లాకు చెందిన దాన్ జరిపిన అక్రమ రిజిస్ట్రేషన్ల జాబితాను రవాణా శాఖ విచారణాధికారులు వెలికి తీశారు. జాబితాలో ఉన్న వాహనాలు ఎక్కడ కనిపించినా తక్షణం స్వాధీనం చేసుకోవాలని, ఇచ్చిన చిరునామాల్లో పరిశీలించి, వాటిని కూడా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. దీంతో పలువురు వాహన యజమానులు రవాణా శాఖ అధికారులకు సరెండర్ అయి, వాస్తవాలు చెప్పి బయటపడాలని చూస్తున్నారు.

అయితే దాన్ మాత్రం నిజాలు బయటపెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారిని హెచ్చరిస్తున్నట్టు తెలుస్తోంది. తనకు రాజకీయ పలుకుబడి ఉన్నదని, రవాణాశాఖ మంత్రి ద్వారానే విషయాన్ని సెటిల్ చేస్తానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అభయం ఇస్తున్నట్టు సమాచారం. దీంతో ముందుకు వచ్చే వాహన యజమానులు కూడా వెనకడుగు వేస్తున్నారు. ఈ స్కామ్‌లో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, మహా అయితే 420 చీటింగ్ కేసు తప్ప ఏమీ పెట్టలేరని కూడా సదరు దాన్ చెబుతున్నట్టు తెలుస్తోంది.

మరోవక్క దొంగ ఆర్‌సీలు పొందిన వారు తమకు సహకరించకపోతే.. అదుపులోకి తీసుకుని విచారించాలని జాబితాలు చేతపుచ్చుకున్న రవాణాశాఖ ఉన్నతాధికారులు ఆలోచిస్తున్నట్టు సమాచారం. లేని వాహనాలకు రిజిస్ట్రేషన్ చేయించడం, కాలం తీరిన వాహనాలకు దొంగ ఆర్‌సీలో పొందు పరిచిన చాసిస్ నెంబర్లను ట్యాంపరింగ్ చేయించటం రెండూ నేరాలేనని, ఈ కేసులను తేలిగ్గా తీసుకోకూడదని రవాణాశాఖ ఉన్నతాధికారులు కూడా భావిస్తున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం తమ శాఖకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా ఉండటంతో.. రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు కూడా సీరియస్‌గా దృష్టి సారించారు.

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్ & రాయసం ఫౌండేషన్

ప్రముఖ రచయిత్రి
డా॥ ముక్తేవి భారతిగారికి
శ్రీమతి రాయసం మహాలక్ష్మి పురస్కారం

ప్రముఖ సాహితీ వేత్త
డా॥ ఓలేటి పార్వతీశంగారికి
శ్రీ రాయసం సుబ్బారాయుడు పురస్కారం- బహూకరణ

గురువారం 30-12-2021 సా॥ 6 గంటలకు
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి
డా॥ కె.వి. రమణ ఐ.పి.ఎస్. (ర)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

అధ్యక్షులు
ఆచార్య ఎన్. గోపి
పూర్వ ఉపకులపతి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథి
డా॥ సి. భవానీదేవి, ప్రముఖ రచయిత్రి

గౌరవ అతిథి
డా॥ తటవర్తి రాజగోపాలం, ప్రముఖ రచయిత

అతిథులకు సత్కారం
శ్రీ రాయసం వెంకట్రామయ్య, ఐ.ఆర్.ఎస్. (ర.)
ప్రముఖ రచయిత

సా॥ 6 నుండి 6-45 వరకు డా॥ ఎం.ఆర్.కె. ప్రభాకర్ మరియు బృందంచే లలిత సంగీత విభావరి

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ర) అధ్యక్షులు, కిన్నెర
ఆర్.యస్.రాయుడు, కార్యదర్శి, రాయసం ఫౌండేషన్
మద్దాళి రఘురామ్, కార్యదర్శి, కిన్నెర

రాజస్థాన్‌లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:రెండు గ్రూపులు.. వాటికి సంబంధించిన వివిధ వ్యాపార సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ (ఐటీ శాఖ) 22.12.2021న సోదాలు, జప్తు కార్యకలాపాలను నిర్వహించింది. ఐటీ శాఖ సోదాలు నిర్వహించిన గ్రూపులలో ఒక వ్యాపార గ్రూపు సంస్థ రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు, వైర్లు, ఎల్ఈడీలు, స్థిరాస్తి, హోటల్ వ్యాపారం, తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మరొక గ్రూపు జైపూర్, సమీప నగరాల్లో మనీ లెండింగ్ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ఐటీ శాఖ సోదాలు జైపూర్, ముంబయి, హరిద్వార్‌తో సహా వివిధ ప్రదేశాలలో 50 కంటే ఎక్కువ ప్రాంగణాలలో జరిగాయి. ఐటీ శాఖ అధికారులు నిర్వహించిన ఈ సోదాలలో పెద్ద సంఖ్యలో నేరారోపణ పత్రాలు, డిజిటల్ డేటా గుర్తించారు. అధికారులు వాటిని స్వాధీనంలోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సాక్ష్యాల ప్రాథమిక విశ్లేషణలో స్విచ్‌లు, వైర్లు, ఎల్ఈడీలు మొదలైన వాటి తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న అనేక సంస్థలు సాధారణ ఖాతా పుస్తకాల్లో నమోదు చేయని వస్తువులను విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించుకునేందుకు బోగస్ ఖర్చులు చేస్తున్నట్లు విచారణలో గుర్తించారు. లెక్కలు చూపని వస్తువుల విక్రయంపై నగదు భాగం రసీదుల జాడ కూడా కనుగొనబడింది. ఈ గ్రూప్ విషయానికొస్తే, రూ.150 కోట్లకు పైగా వెల్లడించని ఆదాయాలను జరిపినట్టుగా తేలింది. వీటిని రుజువు చేసే లావాదేవీలను సెర్చ్ టీమ్ గుర్తించింది. గ్రూప్‌లోని ఒక కీలక వ్యక్తి రూ.55 కోట్ల సొమ్మును వెల్లడించని ఆదాయంగా అంగీకరించారు, దానిపై పన్ను చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఇతర గ్రూపునకు సంబంధించి స్వాధీనం చేసుకున్న మరియు ఇతర సంబంధిత పత్రాల విశ్లేషణలో చాలా రుణాలు నగదు రూపంలో ఇవ్వబడ్డాయి. ఈ రుణాలపై సాపేక్షంగా అధిక వడ్డీ రేటును వసూలు చేసినట్లు వెల్లడైంది. ఈ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న వ్యక్తుల ఆదాయ రిటర్న్స్‌లో అడ్వాన్స్‌డ్ చేసిన రుణాలు లేదా వాటిపై వచ్చిన వడ్డీ ఆదాయాలు వెల్లడించలేదు. ఈ గ్రూపులో రూ.150 కోట్లకు పైగా వెల్లడించని ఆదాయానికి సంబంధించిన ఆధారాలు లభించాయి. సోదాలలో ఇప్పటివరకు మొత్తం రూ.17 కోట్ల విలువైన లెక్కల్లో చూపని నగదు, నగలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కొనసాగుతోంది.

'రజనీకాంత్' ఫౌండేషన్ ద్వారా 'పేద' విద్యార్థులకు ఉచిత శిక్షణ

చెన్నైడిసెంబర్ 28:తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎన్ ఎస్పీఎస్సీ)నిర్వహించే కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు పోటీపడే యువతీయువకులకు రజనీకాంత్ ఫౌండేషన్ మెరుగైన శిక్షణ ఇవ్వనుంది. దీనికోసం సూపర్ -100బ్యాచ్ పేరిట ప్రత్యేక విధానాన్ని రూపొందించారు. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల (డిసెంబరు 12) తన పుట్టిన రోజు సందర్భంగా రజనీకాంత్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రకటించారు. తన రజనీకాంత్ ఫౌండేషన్ ద్వారా యువతకు చేయూతనివ్వనున్నారు. 100 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ఎంపిక చేసి వారికి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం అని రజనీకాంత్ ఫౌండేషన్ వెల్లడించింది. ప్రస్తుతం సూపర్-100 బ్యాచ్ కు రిజిస్ట్రేషన్లు చేపట్టారు.

రాష్ట్ర ఆరోగ్య సూచీ నాలుగో ఎడిషన్ విడుదల చేసిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:2019-20 రాష్ట్ర ఆరోగ్య సూచీ నాలుగో ఎడిషన్ ను నీతి ఆయోగ్ ఈ రోజు విడుదల చేసింది. "ఆరోగ్యకరమైన రాష్ట్రాలు, ప్రగతిశీల భారతదేశం" పేరుతో ఈ నివేదిక, రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు వాటి ఆరోగ్య ఫలితాలతో పాటు వాటి మొత్తం స్థితి కి సంబంధించి ఏటా పెరుగుతున్న పనితీరుపై ర్యాంక్ లు ఇస్తుంది.

రిపోర్ట్ నాల్గవ రౌండ్ 4 2018-19 నుంచి 2019-20 మధ్య కాలంలో రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల మొత్తం పనితీరు, పెరుగుతున్న మెరుగుదలను లెక్కించడం, హైలైట్ చేయడంపై దృష్టి సారించింది.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ కుమార్, సీఈఓ అమితాబ్ కాంత్, అదనపు కార్యదర్శి డాక్టర్ రాకేష్ సర్వాల్, ప్రపంచ బ్యాంకు సీనియర్ హెల్త్ స్పెషలిస్ట్ షీనా ఛబ్రా సంయుక్తంగా ఈ నివేదికను విడుదల చేశారు. ప్రపంచ బ్యాంకు సాంకేతిక సహాయంతో, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ ఎఫ్ డబ్ల్యు) తో సన్నిహిత సంప్రదింపులు జరిపి నీతి ఆయోగ్ ఈ నివేదికను రూపొందించింది.

రాష్ట్రాలు ,కేంద్ర పాలిత ప్రాంతాల రాష్ట్రాల పని తీరును అంచనా వేయడానికి రాష్ట్ర ఆరోగ్య సూచిక వార్షిక సాధనం. ఇది 'ఆరోగ్య ఫలితాలు', 'పరిపాలన ,సమాచారం', 'కీ ఇన్ పుట్ లు/ప్రక్రియలు' డొమైన్ ల కింద వర్గీకరించిన 24 ఇండికేటర్ ల ఆధారంగా సంకలన సమగ్ర సూచీ. ప్రతి డొమైన్‌కు ఫలితం సూచికల కోసం అధిక స్కోర్‌తో దాని ప్రాముఖ్యత ఆధారంగా బరువులు కేటాయించబడ్డాయి. ఫలితాల సూచిక ల కోసం ప్రతి డొమైన్ కు దాని ప్రాముఖ్యత ఆధారంగా అధిక స్కోరుతో విలువ ఇవ్వబడుతుంది.

ఒకే లాంటి సంస్థల మధ్య పోలికను నిర్ధారించడానికి, ర్యాంకింగ్ ను 'పెద్ద రాష్ట్రాలు', 'చిన్న రాష్ట్రాలు', 'కేంద్ర పాలిత ప్రాంతాలు'గా వర్గీకరించారు.' పెద్ద రాష్ట్రాల్లో ' వార్షిక ప్రోత్సాహక పని తీరు పరంగా- ఉత్తరప్రదేశ్, అస్సాం ,తెలంగాణ కు మొదటి మూడు ర్యాంక్ లు లభించాయి.

ప్రోత్సాహక పనితీరు ,మొత్తం పనితీరుపై పెద్ద రాష్ట్రాల వర్గీకరణ

2019-20 లో కాంపోజిట్ ఇండెక్స్ స్కోరు ఆధారంగా మొత్తం ర్యాంకింగ్ లో, అగ్రశ్రేణి రాష్ట్రాలు కేరళ ,తమిళనాడు 'పెద్ద రాష్ట్రాల్లో', మిజోరం త్రిపుర 'చిన్న రాష్ట్రాల్లో', డిహెచ్ అండ్ డిడి ,చండీగఢ్ యుటిలలో ఉన్నాయి.

పనితీరును కొలవడానికి బలమైన ,ఆమోదయోగ్యమైన యంత్రాంగాన్ని ఉపయోగిస్తారు. అంగీకరించిన సూచికలపై ఎన్ ఐ టి ఐ నిర్వహించే పోర్టల్ ద్వారా డేటా ను ఆన్ లైన్ లో సేకరిస్తారు.పారదర్శక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసిన స్వతంత్ర వాలిడేషన్ ఏజెన్సీ ద్వారా డేటా నుధృవీకరిస్తారు. వాలిడేట్ చేసిన డేటా షీట్ లను వెరిఫికేషన్ కోసం రాష్ట్రాలకు పంచుతారు. తరువాత ఏవైనా విభేదాలు లేదా వివాదాలను పరిష్కరించడం కోసం రాష్ట్రాలతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తారు. ఈ విధంగా పరిష్కరించబడిన తుది షీట్లు రాష్ట్రాలతో పంచుకోబడతాయి, ఒప్పందం తరువాత, డేటా ఖరారు చేయబడుతుంది . దానిని విశ్లేషణ , నివేదిక తయారీ కోసం ఉపయోగిస్తారు.'' రాష్ట్రాలు రాష్ట్ర ఆరోగ్య సూచిక వంటి సూచీలను గ్రహించి, వాటిని తమ విధాన రూపకల్పన ,వనరుల కేటాయింపులో ఉపయోగించడం ప్రారంభించాయి. ఈ నివేదిక పోటీ ,సహకార ఫెడరలిజం రెండింటికీ ఒక ఉదాహరణ '' అని విసి డాక్టర్ రాజీవ్ కుమార్ అన్నారు.

'ఈ సూచిక ద్వారా మా లక్ష్యం రాష్ట్రాల చారిత్రక పనితీరును మాత్రమే కాకుండా వాటి పెరుగుతున్న పనితీరును కూడా చూడటం. ఈ ఇండెక్స్ రాష్ట్రాలు ,యుటిల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ,క్రాస్ లెర్నింగ్ ను ప్రోత్సహిస్తుంది' అని సిఇఒ అమితాబ్ కాంత్ అన్నారు.

ఇండెక్స్ 2017 నుండి సంకలనం, ప్రచురణ జరుగుతోంది. ప్రచురించబడుతోంది. బలమైన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించడం, సర్వీస్ డెలివరీని మెరుగుపరచడం దిశగా రాష్ట్రాలు/యుటిలను నడిపించడమే ఈ నివేదికలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

నేషనల్ హెల్త్ మిషన్ కింద ఇండెక్స్ ను ప్రోత్సాహకాలకు లింక్ చేయాలనే ఎంఓహెచ్ ఎఫ్ డబ్ల్యు నిర్ణయం ద్వారా ఈ వార్షిక సాధనం ప్రాముఖ్యతను సంతరించుకుంది. బడ్జెట్ వ్యయం ,ఇన్ పుట్ ల నుండి అవుట్ పుట్ లు ,ఫలితాల వైపు యు దృష్టిని మళ్ళించడం లో దీని పాత్ర కీలకం.

జోరుగా కోడి పందేలు

బాపట్ల డిసెంబర్ 28: : సంక్రాంతి పండుగకు ముందే కోడి పందేలు పట్టణ, గ్రామాల శివారులో జోరుగా సాగుతున్నాయి. మండల, పట్టణ ప్రాంతాల్లో పందెం కోళ్లకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. పందెం రాయుళ్లు ఇప్పటి నుంచే కోడి పందేలు వేస్తూ మూగ జీవాలను హింసిస్తూ వారి సంతోషాన్ని నింపుకుటున్నారు. వందల నుంచి వేల వరుకు బెట్టింగ్ లు కాస్తూ కోడి కాళ్లకు కత్తులు కట్టి మరి పందెంలోకి దించుతున్నారు. ప్రత్యేకంగా పందెం కోళ్లకు శిక్షణ ఇచ్చి విక్రయాలు జరపడంతో పాటు, బెట్టింగులు వేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

బాపట్ల, కార్లపాలెం, పిట్లవానిపాలెం మండలంలో గల గ్రామాల్లో కోడి పందేల రాయుళ్లు అధికారుల కళ్ళు గప్పి పందేలు వేస్తున్నారంటే మాములు విషయం కాదని చెప్పాలి. బహిరంగ ప్రదేశాల్లో వాహనాలపై పందెం కోళ్లు తరిలిస్తూ బాగా పరిచయమున్న వ్యక్తులకు రూ.5వేలు నుంచి రూ.15వేలు వరకు విక్రయాలు జరుపుతున్నారు. వ్యక్తుల సంతోషాల కోసం మూగజీవాలను హింసించడం చట్టరీత్యా నేరమని జంతు ప్రేమికులు వాపోతున్నారు. అధికారులు కోడి పందేలు వేయడం చట్టరీత్యా నేరమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన అధికారుల మాటలను తుంగలో తొక్కి బహిరంగ ప్రదేశాల్లో కోడి కాళ్లకు కత్తులు కట్టి పందేలు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగకు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో బరి కట్టి పందేలు వేసే అవకాశమున్న నేపథ్యంలో పోలీసులు కోడి పందేలు వేసే నిర్వాహకులపై కఠినంగా వ్యవహరించాలని జంతువుల ప్రేమికులు కోరుతున్నారు. ఈ విషయంపై బాపట్ల రూరల్ యస్ఐ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ? కోడి పందేలు వేసే వారిపై కేసులు నమోద జైలుకు పంపిస్తామని చెప్పారు.

భారత దేశ ఘన వారసత్వాన్ని బీజేపీ వెరిపేస్తోంది : సోనియా గాంధీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: భారత దేశ స్వాతంత్ర్యోద్యమంలో తమకు అర్హతలేని పాత్రను కల్పించుకోవడం కోసం చరిత్రను బీజేపీ తిరగరాస్తోందని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోపించారు. విద్వేషం, నిరాధార అభిప్రాయాలు నిండిన విభజన సిద్ధాంతాలు మన సమాజపు లౌకికవాద అల్లికకు మహా విపత్తు కలగడానికి కారణమవుతున్నాయన్నారు. ఈ విభజన సిద్ధాంతాలు మన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎటువంటి పాత్రను పోషించలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 137వ వ్యవస్థాపక దినోత్సవాల సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

విద్వేషం, నిరాధార అభిప్రాయాలు నిండిన విభజన సిద్ధాంతాలు మన సమాజపు లౌకికవాద అల్లికకు మహా విపత్తు కలగడానికి కారణమవుతున్నాయని, ఈ సిద్ధాంతాలు మన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎటువంటి పాత్రను పోషించలేదని చెప్పారు. ఇప్పుడు వీరు తమకు అర్హతలేని పాత్రను కల్పించుకోవడం కోసం చరిత్రను తిరగరాస్తున్నారన్నారు.

"వారు మనోభావాలను రెచ్చగొడతారు, భయాన్ని నింపుతారు, శత్రుత్వ భావాన్ని వ్యాపింపజేస్తారు. మన పార్లమెంటరీ ప్రజాస్వామిక అత్యుత్తమ సంప్రదాయాలను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తున్నారు. ఈ విధ్వంసకర శక్తులపై ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తన శక్తినంతటినీ కూడగట్టుకుని పోరాడుతుంది" అని సోనియా చెప్పారు.

ఎన్నికల్లో ఓటములు ఎదురైనప్పటికీ, కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు అనివార్యమని తెలిపారు. వైవిధ్యభరితమైన సమాజపు ప్రజలందరికీ సేవ చేయాలనే కాంగ్రెస్ నిబద్ధత చిట్టచివరి వరకు కొనసాగుతుందని చెప్పారు.

అంతకుముందు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎంపీలు, అనేక మంది నేతలు పాల్గొన్నారు.

వరికి బదులు ప్రత్యామ్నాయంగా పంటలు వేసే విధంగా ప్రోత్సహించాలి

మెదక్, డిసెంబర్ 28, (నేటినిజం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం యాసంగిలో ధాన్యం కొనుగోలు చేయబోమని ఖరాఖండిగా చెప్పినందున రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేసే విధంగా ప్రోత్సహించవలసినదిగా శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సాగునీటి సలహా సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు, సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ యాసంగి పంటను ఎఫ్.సి.ఐ. కొనుగోలు చేయదు కాబట్టి ప్రత్యామ్నాయ పంటలైన కందులు, మినుములు, పేసర్లు, వేరుశనగ, ఆయిల్ సీడ్స్, పత్తి, నువ్వులు వంటి పంటలు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ఒక వేళ రైతులు అవసరాల మేరకు, లేదా విత్తన డీలర్ల హామీ మేరకు ధాన్యం పండించుకుంటే పరవాలేదని, ప్రభుత్వం మాత్రం యాసంగిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబోదని స్పష్టం చేశారు. కాగా యాసంగిలో రైతుల డిమాండ్, అవసరం మేరకు సింగూరు నుండి సాగునీరు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నీటి పారుదల శాఖ క్రింద ఉన్న 27,675 ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ఆలోచన విధానంలో మార్పు వచ్చేలా చక్కటి కార్యాచరణ, ప్రణాళికతో ముందుకెళ్లి అవగాహన కలిగించవలసినదిగా ఇంజనీరింగ్, వ్యవసాయ శాఖాధికారులకు సూచించారు. వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులు వరికి బదులు తమ పంట పొలాలలో ఏ రకమైన ఆరుతడి పంటలు వేయాలో అవగాహన కలిగించాలన్నారు. అట్టి పంటలను కాపాడుటకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని అన్నారు. భూగర్భ జలాల పెంపునకు శాశ్వత ప్రాతిపదికన మంజీరా నది, హల్దీ వాగు పై నిర్మిస్తున్న చెక్ డ్యాంలు త్వరితగతిన పూర్తి చేయుటకు ఈ యాసంగి మంచి అవకాశమని, అటు ప్రభుత్వానికి నష్టం కలగకుండ, ఇటు రైతులకు ఇబ్బంది లేకుండా శ్రామికులు, మెషినరీని అధికంగా పెట్టి పనులను వేగిరపరచాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అంతకు ముందు కాళేశ్వరం కాలువ నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయాలని ఆర్.డి.ఓ. లకు సూచించించారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ సూపెరింటెండెండింగ్ ఇంజనీర్ యేసయ్య, ఈఈలు శ్రీనివాస్ రావు, కీమా నాయక్, మెదక్, తూప్రాన్ ఆర్.డి.ఓ. లు సాయి రామ్, శ్యామ్ ప్రకాష్, సాగునీటి సలహా సంఘం సభ్యులు, కొంపల్లి సుభాష్ రెడ్డి, నరసింహ రెడ్డి, రామ కిషన్, డి. ఈ.ఈ. లు శివ నాగరాజు, జగన్నాధం, శ్రీధర్ , శ్రీకాంత్, ఏ.ఈ.ఈ. లు విజయకుమార్, శ్రీహరి గౌడ్, అనురాధ, టింకు డి, తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీడీ అర్థాల్లో ఎస్పీ ప్రత్యేకం: అమిత్ షా విమర్శలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: సమాజ్‌వాదీ పార్టీకి సంబంధించి ఏబీసీడీ అనే అక్షరాలకు ఒక ప్రత్యేక అర్థముందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని హర్దోళిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఆయన ఈ ప్రత్యేక అర్థాన్ని చెప్పుకొచ్చారు. ఏ అంటే అపరాద్ ఉ ఆంతకవాదీ (అపరాధులు, దేశద్రోహులు) అని, బీ అంటే భాయి ఉ భతీజావాద్ (తమ్ముడు, పిల్లలవాదులు) అని, సీ ఎంటే కరప్షన్ (అవినీతి) అని ఇక డీ అంటే దంగా (అల్లర్లు సృష్టించేవారు) అని అమిత్ షా చెప్పుకొచ్చారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఈ ఫిబ్రవరి-మార్చి నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు బీజేపీ పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తోంది. ఒకవైపు విజయ యాత్ర పేరుతో సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ దూసుకుపోతున్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన స్థానిక ఎన్నికల్లో ఎస్పీ అతి ఎక్కువ స్థానాలను గెలుచుకుని బీజేపీ, బీఎస్పీని వెనక్కి నెట్టి మొదటి స్థానంలో నిలిచింది. అఖిలేష్ దూకును ఆపి మరోమారు భారీ మెజారిటీతో యూపీలో పాగా వేయాలని బీజేపీ పావులు కదుపుతోంది.

గూడెం గ్రామస్తులు సెల్ఫ్ లాక్‌డౌన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28(నేటినిజం ప్రతినిధి):దేశవ్యాప్తంగా రోజురోజుకు కరోనా కేసులు, ఒమిక్రాన్ కేసులు పెగుతున్నాయి. దీంతో కరోనా, ఒమిక్రాన్ ల నుంచి తమను తాము కాపాడుకునేందుకు గ్రామాల ప్రజలు ఆలోచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరోక గ్రామంలో గ్రామస్తులు సెల్ఫ్ లాక్‌డౌన్ విధించుకున్నారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామస్తులు పది రోజుల పాటు సెల్ఫ్ లాక్ డౌన్ ప్రకటించుకోగా కొత్తగా ఎల్లారెడ్డి పేట మండలం నారాయణపురం గ్రామస్థులు తీర్మానం చేసుకొని బుధవారం రోజు నుండి గురువారం వరకు రెండు రోజుల పాటు లాక్ డౌన్ ప్రకటించుకున్నారు. నారాయణపురం కు చెందిన గల్ఫ్ కార్మికుడికి ఒమిక్రాన్ నిర్ధారణ కావడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామ ప్రజలు ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజులు గ్రామంలోని అన్ని రకాల దుకాణాలు మూసి వేయడానికి తీర్మానించుకున్నారు. కిరాణా షాపులకు మాత్రం ఉదయం 10 గుంటల వరకు, సాయంత్రం 6 గంటలు నుండి 8 గంటలు వరకు మినహాయింపు ఇచ్చుకున్నారు.

60 ఏళ్లు పైబడిన వారికి బూస్టర్ కోసం మెడికల్ సర్టిఫికెట్ అక్కర్లేదు: కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: ఇతర వ్యాధులతో బాధపడుతూ 'ప్రికాషనరీ డోస్' (బూస్టర్ డోస్) తీసుకోవాలనుకునే 60 ఏళ్లు పైబడిన వృద్ధులు మెడికల్ సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. తమ పేరు నమోదు చేసుకోవాలకునే వారు మెడికల్ సర్టిఫికెట్ లేకుండానే రిజిస్టర్ చేయించుకోవచ్చని, బూస్టర్ డోస్ తీసుకోవచ్చని తెలిపింది. రాష్ట్రాలతో కేంద్ర ఆరోగ్య కార్యదర్శి మంగళవారంనాడు జరిపిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అరవై ఏళ్ల పైబడిన వారు ప్రికాషనరీ డోస్ తీసుకోవాలని అనుకుంటే డాక్టర్ నుంచి సర్టిఫికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదని సమావేశం నిర్ణయించింది. అయితే, వ్యాక్సిన్ తీసుకునే ముందు వారు తమ సొంత వైద్యుని తప్పనిసరిగా సంప్రదించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు ఆరోగ్య కార్యదర్శి రాకేష్ భూషణ్ లేఖలు రాశారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు కూడా ఫ్రంట్ లైన్ వర్కర్ల క్యాటగిరిలోకి వస్తారని, ప్రికాషనరీ డోస్ (బూస్టర్) తీసుకునేందుకు వారు అర్హులని ఆ లేఖలో కేంద్ర ఆరోగ్య కార్యదర్శి స్పష్టం చేశారు. ప్రికాషనరీ డోస్ ఇవ్వడమనేది వాళ్లు అంతకుముందు రెండో డోసు ఎప్పుడు తీసుకున్నారనే దానిపై ఆధారపడి ఉంటుందని, సెకెండ్ డోస్ తీసుకున్న 9 నెలల తర్వాతే వారు ప్రికాషనరీ డోస్ తీసుకునేందుకు అర్హులవుతారని తెలిపారు.

ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు - 2021

కవులకు విజ్ఞప్తి

34వ ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు - 2021 కోసం కవుల నుండి కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నాము.

అవార్డు పరిశీలన కోసం 2021 లో ప్రచురింపబడిన కవితా సంపుటాలను మాత్రమే పంపాలి.

ఎంపికైన ఉత్తమ కవితా సంపుటికి ఆరువేల నగదు మరియు షీల్డ్ తో కవికి సత్కారం ఉంటుంది

05.01.2022 తేదీలోగా నాలుగు ప్రతులను ఈ క్రింది చిరునామాకు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాము

డా. రాధేయ
చైర్మన్- ఉమ్మడిశెట్టి లిటరరీ ట్రస్ట్
13-01-606-1 షిర్డీనగర్, రెవిన్యూ కాలనీ,
అనంతపురం - 515001
సెల్: 9985171411

నిరుపేదలకు వరం సీ.ఎం.ఆర్ఎఫ్

సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల అందజేత.!

మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు రమేష్ బాబుకు కృతజ్ఞతలు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణానికి చెందిన 11మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన దాదాపు 3లక్షల 85వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు తెరాస పట్టణ పుల్కం రాజు,కౌన్సిలర్ లు బింగి మహేష్ సిరిగిరి చందు,నరాల శేఖర్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు పెద్ద వరమనిఅన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్, లు ,వైద్యం శ్రీశక్తి గ్రూప్లకు ఆర్థికసాయం రైతులకు రైతుబంధు, రైతుబీమా ఇలా ఎన్నో ప్రతి పథకాలు ప్రతి ఒక్క వర్గానికి ఎన్నో సంక్షేమ పథ అందిస్తున్న వారి జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తున్నారు.కరోనా కష్టకాల సమయంలో కూడా నిరుపేద ప్రజలకు ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.ఈ సందర్భంగా చెక్కులు మంజూరు చేసి న కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్,తెరాస నాయకులు రామతీర్థం రాజు , జడల శ్రీనివాస్ , కందుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28(నేటినిజం (ప్రతినిధి): కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ 137 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకున్నారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆరోజు బ్రిటిష్ వారితో కొట్లాడి ఎన్నో త్యాగాలు చేసి భారత దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ త్యాగం చేసి సోనియా గాంధీ గారు తెలంగాణ ఇచ్చిన పార్టీ కొందరు తెలియని దద్దమ్మలు కాంగ్రెస్ పార్టీ గురించి చిల్లర మాటలుమాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు ఈ కార్యక మంలో జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగా ధర్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సత్యం మం డల ఉపాధ్యక్షులు ముదామ్ ప్రదీప్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య యాదవ్ గ్రామ అధ్యక్షులు మాందల లింబ య్య శేంకర్ కాశిరాం తిరుపతి యాదవ్ నారాయణ లింబయ్య నిత్యానందంరాస రవీందర్ రెడ్డి అశోక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయ కులు విజయవంతం చేయడం జరిగింది

వేములవాడ పట్టణంలో 137 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

పార్టీ సీనియర్ నాయకులను శాలువలతో సత్కరించి ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28(నేటినిజం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ 137వవ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు .

అనంతరం పార్టీ సీనియర్ నాయకులకు వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆదిశ్రీనివాస్ ఘనంగా సత్కరించారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు లోబడి నియమావళికి కట్టుబడి పార్టీ కోసం అమరులైన దివంగత మాజీ ప్రధానులు స్వర్గీయ ఇందిరాగాంధీ ,రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది. నేటి ప్రత్యేక తెలంగాణ ను సాధించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అనిదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పేద, బడుగు బలహీనవర్గాల కి అండగా నిలించిందిని,అలాగే కూడు, గూడు, గుడ్డ అనేది ప్రత్యేక అంజెండఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రాజెక్టులు,సంక్షేమ పథకాలే అని అన్నారు

కాంగ్రెస్ పార్టీ నీ ఆదరించండి, పార్టీలో చేరండిప్రజలకు అండగా ఉండేది , ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారుఈ దేశం అభివృద్ధి చెందింది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, మోడిగే చంద్రశేఖర్, కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణు పాత సత్య లక్ష్మి, కనికరపు రాకేష్ ,కూర దేవయ్య, అరుణ్ తేజ చారి , నాగుల రాము గౌడ్, తోట లహరి, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, తంగెళ్ల గణేష్, నక్క భూమయ్య, గడ్డం రేణుక, మండే రాజు, తాజ్, నాగుల మహేష్, గెంటి యాల ప్రకాష్, దాడి మల్లేశం, తదితరులు ఉన్నారు

వంటనూనెలో భారతదేశాన్ని 'అత్మనిర్భర్' గా మార్చాలన్నది లక్ష్యం: శ్రీ తోమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28:ఈశాన్య రాష్ట్రాలు మినహా ఇతర రాష్ట్రాల కోసం వంటనూనె- ఆయిల్ పామ్ జాతీయ మిషన్ వ్యాపార సదస్సు ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈ రోజు హైదరాబాద్ లో ప్రారంభించారు. వంటనూనెలపై కొత్తగా ప్రారంభించిన కేంద్ర ప్రాయోజిత పథకంపై విస్తృత సమాచారాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో, ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ వ్యాపార శిఖరాగ్ర సదస్సులను నిర్వహిస్తోంది. ఇది జాతీయ మిషన్ రెండవ సదస్సు. మొదటిది ఈ ఏడాది అక్టోబర్ ప్రారంభంలో ఈశాన్య రాష్ట్రాల కోసం గువాహతి లో జరిగింది.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఒక ఆయిల్ పామ్ మొక్కకు నీరు పెట్టడం ద్వారా సదస్సు ను ప్రారంభించారు. వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాశ్ చౌదరి, తెలంగాణ, కేరళ వ్యవసాయ మంత్రులు కూడా పాల్గొన్నారు.

వంటనూనె - ఆయిల్ పామ్ పై జాతీయ మిషన్ ను విజయవంతంగా అమలు చేయడానికి వనరుల కొరత ఉండదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ సదస్సు లో ప్రసంగిస్తూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి శ్రీ న రేంద్ర మోదీ నాయకత్వంలో పామాయిల్ రంగంలో భారత దేశం స్వావలంబన

సాధించాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని శ్రీ తోమర్ తెలిపారు " ప్రస్తుతం సుమారు 3 లక్షల హెక్టార్ల భూమి పామాయిల్ సాగులో ఉండగా, దేశంలో సుమారు 28 లక్షల హెక్టార్ల భూమి ఆయిల్ పామ్ సాగుకు అనువుగా ఉన్నట్టు అధ్యయనాలు వెల్లడించాయి.వంట నూనె లో భారతదేశాన్ని అత్మనిర్భర్ గా మార్చడానికి 28 లక్షల హెక్టార్ల భూమిని ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం మా లక్ష్యం" అని శ్రీ తోమర్ అన్నారు.

పామాయిల్ ఉత్పత్తిని పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషిని ప్రశంసించిన శ్రీ తోమర్, పామాయిల్ ఉత్పత్తిలో తెలంగాణ ను సారథ్య స్థాయి లో ఉన్న రాష్ట్రంగా తాను చూస్తున్నానని చెప్పారు.రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం అవకాశాల గురించి మాట్లాడుతూ, ఉత్పత్తికి ఆటంకం కలిగించకుండా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి సహజ వ్యవసాయాన్ని స్వీకరించి ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన పిలుపునిచ్చారు.

తొలి బిజినెస్ సమ్మిట్ నుంచి ఆయిల్ పామ్ - వంట నూనెల జాతీయ మిషన్ కింద సాధించిన పురోగతి పట్ల శ్రీ తోమర్ సంతోషం వ్యక్తం చేశారు. వయబిలిటీ గ్యాప్ పేమెంట్ కోసం తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం ఎమ్ఒయుపై సంతకాలు చేసింది, మిషన్ కొత్త నిబంధనలను చేర్చి 11 రాష్ట్రాల సవరించిన వార్షిక కార్యాచరణ ప్రణాళికలను ఖరారు చేసింది.వంట వైవిధ్యకార్యక్రమం ఉప ఇతివృత్తంగా అరుణాచల్ ప్రదేశ్ లో ఆయిల్ పామ్ పై జాతీయ వర్క్ షాప్ ను నిర్వహించింది. రూ.106.90 కోట్ల విలువైన పదకొండు రాష్ట్రాల ఎఎపిలు 6563 హెక్టార్ల లో ఏరియా విస్తరణకు ఆమోదం పొందాయి, 3058 హెక్టార్ల లో రీ ప్లాంటింగ్, ప్రస్తుత 25197 హెక్టార్ లలో నిర్వహణ , అంతర పంట, 1569 హెక్టార్ల లో కొత్త ఆయిల్ పామ్ తోటలు డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పించారు. మిషన్ నుంచి సబ్సిడీతో ఈశాన్య రాష్ట్రాలలో నాలుగు ప్రాసెసింగ్ మిల్స్ ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా, విత్తన మొలకలు ,నారు లభ్యతను పెంచడానికి 3 విత్తన తోటలు ,39 నర్సరీలను ఏర్పాటు చేస్తారు. నాణ్యమైన సేంద్రియ ఎరువు ఉత్పత్తి కోసం వెర్మికంపోస్ట్ షెడ్లు (360) ,తోట పనిముట్లను అద్దెకు తీసుకోవడానికి కస్టమ్ హైరింగ్ సెంటర్లు (18) కూడా ప్రస్తుత సంవత్సరంలో అందుబాటు లోకి వస్తాయి. ఇంకా, ప్రధాన ఆయిల్ పామ్ . మొలకల ఎగుమతి దేశాల భారతీయ రాయబారులతో పెద్ద మొత్తంలో నాణ్యమైన విత్తు పదార్థాలను అంతరాయం లేకుండా సరఫరా చేయడానికి ఒక సమావేశం కూడా జరిగింది.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాశ్ చౌదరి మాట్లాడుతూ, "ప్రస్తుతం మనం వంటనూనె దిగుమతి చేయాల్సి ఉంది. నేటి ఈ వ్యాపార సదస్సు ఈ సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా ప్రాముఖ్యత కలిగి ఉంది " అని అన్నారు. మిషన్ పట్ల తన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, శాస్త్రవేత్తల పరిశోధన, రైతుల కృషి ,ప్రభుత్వ మద్దతు సహాయంతో, ఈ మిషన్ తన లక్ష్యాన్ని సాధిస్తుందని ,భారతదేశాన్ని స్వావలంబన చేయడంలో గణనీయమైన సహకారం అందిస్తుందని ఆయన అన్నారు. వంట నూనెల ఉత్పత్తిని పెంచడానికి, ప్రోత్సాహక ధర అందించడానికి , నూనె గింజల పంటల సేకరణకు ప్రభుత్వం హామీ ఇస్తోందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించడానికి ,ఆయిల్ పామ్ ఎఫ్ ఎఫ్ బిలకు (తాజా పండ్ల గుత్తులు) రైతులకు అధిక ధర ను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని రాష్ట్ర వ్యవసాయ , అనుబంధ రంగాల మంత్రి శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పామ్ విస్తరణ కోసం ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించిందని కూడా తెలిపారు.

కేరళ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి.ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆయిల్ పామ్ ను ప్రోత్సహించడానికి కేరళ ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్ పిఒలు) రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల పంపిణీ కూడా జరిగింది.

అంతకుముందు, వ్యవసాయ కార్యదర్శి శ్రీ సంజయ్ అగర్వాల్ ప్రభుత్వ దార్శనికతను వివరించడం ద్వారా సదస్సుకు శ్రీకారం చుట్టారు. రైతులు, ప్రాసెసర్లు ,రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే సమస్యలను పరిష్కరించేలా మిషన్ కు కట్టుదిట్టమైన రూపకల్పన చేశారు. వంట వేసే మెటీరియల్ సరఫరా, ప్రాసెసర్ల ద్వారా సకాలంలో సేకరణ రైతులకు ఎఫ్ ఎఫ్ బిలు (ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ లు) కోసం గిట్టుబాటు ధరను ఏర్పాటు చేయడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. భూమి , వాతావరణ పరిస్థితుల ఆధారంగా గుర్తించిన ప్రాంతాలు అన్నీ పర్యావరణ ప్రతికూల ప్రభావం లేకుండా ఆయిల్ పామ్ అధిక దిగుబడిని సాధించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఆయన వివరించారు. ఆయిల్ పామ్ తో ఇతర పంటలను అంతర పంటలు గా వేయడం వల్ల నేల ,నీటిని మరింత సంరక్షిస్తుంది . ఇంకా వాతావరణ మార్పులను తగ్గించడానికి మరింత కార్బన్ ను వేరు చేస్తుంది.

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేష్ కుమార్ మాట్లాడుతూ, 3-4 సంవత్సరాలలో తెలంగాణ దేశంలోనే అతిపెద్ద ఆయిల్ పామ్ ఉత్పత్తి ప్రాంతంగా ఆవిర్భవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ విషయంలో రాష్ట్రం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు, ఆయిల్ పామ్. సాగు కోసం తెలంగాణ 26 జిల్లాల ను నోటిఫై చేసిందని, రాష్ట్రంలో 11 ఆయిల్ ప్రాసెసర్లు పనిచేస్తున్నాయని చెప్పారు. 2022-23 సంవత్సరానికి అయిదు లక్షల హెక్టార్ల లో తోటల పెంపకాన్ని లక్ష్యం గా నిర్దేశించినట్టు తెలిపారు. 324 లక్షల విత్తన మొలకలకు ఇండెంట్ ఇచ్చారు. విత్తన నర్సరీ కోసం 1045 హెక్టార్ల భూమిని సేకరించారు. 23 నర్సరీలను ఏర్పాటు చేశారు.

వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి సుభద్రా ఠాకూర్, పలు రాష్ట్రాల ప్రిన్సిపల్ సెక్రటరీలు, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ,నీతి ఆయోగ్, ఐసిఎఆర్ సంస్థలు, ఎంఈఏ అధికారులు, వైస్ ఛాన్సలర్లు, ఎస్ బిఐ, నాబార్డ్, నాఫెడ్, సాల్వెంట్ ఎక్స్ ట్రాక్షన్ అసోసియేషన్ (సీ), జీఎతిశ్రీఎపామ్ పరిశ్రమకు చెందిన ప్రముఖ ప్రాసెసర్లు, ప్రగతిశీల రైతులు , వ్యవసాయ వ్యాపార వాణిజ్యానికి చెందిన సానుకూల పెట్టుబడిదారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28(నేటినిజం (ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలంలోని వెంకటంపల్లి గ్రామంలోని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 137వ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ని వెంకటయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ బండ శ్రీనివాస్ గోపాల్ శ్రీనివాస్ ను నూకలమర్రి గ్రామ ఎంపీటీసీ బొడ్డు శంకరవ్వ రాములు చంద్రయ్య భాస్కర్ జగదీశ్వర్ ఎదురు గట్ల గ్రామ సర్పంచ్ కరుణాకర్ గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వడ్ల కొనుగోలు విషయాలలో యాసంగి పంట కొనుగోలు వరి దాన్యం విషయాలలో ప్రజలను రైతులను తప్పుదోవ పట్టించే విధంగా రైతుల బతుకులు ఆగం చేస్తూ ఇంధన ధరలు పెట్రోల్ డీజిల్ ధరలను ప్రజలతో ఆర్థికంగా నష్టపరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరు మార్చుకోకుంటే ప్రజలు తీవ్రంగా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఉన్నది రానున్నది రైతు రాజ్యమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 2014 -2018మేనిఫెస్టో పెట్టినటువంటి అంశాలకు సంబంధించి రైతు రుణమాఫీ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక దశ రుణ మాఫీ మాత్రమే చేసినారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు

భక్తుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయండి

-మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం కల్పించండి

-ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్‌ను కోరిన విశ్వహిందూ పరిషత్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28(నేటినిజం (ప్రతినిధి):వచ్చే ఏడాదిలో జరిగే సమ్మక్క-సారక్క, శివరాత్రి జాతర లను పురస్కరించుకుని దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, మౌలిక వసతులు కల్పించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ను కోరారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఆలయ ఈవోను కలిసిన వారు పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తులకు సరైన నీటి వసతి, మరుగుదొడ్ల సదుపాయం లేదని, కనీసం అన్నదాన సత్రంలోని వాటర్ ఫిల్టర్ గత సంవత్సర కాలంగా పని చేయకున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో విచ్చలవిడిగా అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో భక్తులు నడిచేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజన్న కోడెలకు దాతలు ముందుకు వచ్చి విరివిగా పరి గడ్డి వితరణ చేస్తున్నారని, వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. వీటన్నింటిపై తమరు ప్రత్యేక చొరవ తీసుకుని ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ క్రమంలో వీహెచ్ పి నాయకులు మాట్లాడుతూ తాము ప్రస్తావించిన పలు అంశాలపై ఈవో కృష్ణ ప్రసాద్ సానుకూలంగా స్పందించి వారి పరిధిలో ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు, నాగుల రాము గౌడ్,రాహుల్, అభిలాశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వీ భేటీ

అమరావతి, డిసెంబర్ 28:దేశీయ ఫార్మా దిగ్గజం సన్ ఫార్మా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సంఘ్వీ నేడు ఏపీ సీఎం జగన్ ను కలిశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి వచ్చిన సంఘ్వీ? సీఎం జగన్ తో చర్చలు జరిపారు. అనంతరం సంఘ్వీ మాట్లాడుతూ..ఏపీ సీఎంతో సమావేశం కావడం పట్ల సంతోషిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి పట్ల ఆయన ఆలోచనలు బాగున్నాయని కితాబునిచ్చారు. రాష్ట్రంలో ప్రజల ఆదాయం పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రశంసించారు.

పరిశ్రమల సాయంతో రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల పెంపు కోసం ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషి తనను ఆకట్టుకుందని సంఘ్వీ పేర్కొన్నారు.

ఏపీలో అమలు చేస్తున్న స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలు భేషుగ్గా ఉన్నాయని, రాష్ట్రంలో సమగ్ర రీతిలో ఫార్మా పరిశ్రమ ఏర్పాటుకు తాము ఆసక్తిగా ఉన్నామని ప్రకటించారు. ఇక్కడే ఔషధాలు తయారు చేసి, ఇక్కడి నుంచే ఎగుమతి చేసేలా పరిశ్రమకు రూపకల్పన చేస్తున్నామని వివరించారు. ప్రాజెక్టును కార్యరూపంలోకి తెచ్చేందుకు ఏపీ అధికారులతో సంప్రదింపులు షురూ చేస్తామని చెప్పారు. సీఎం జగన్ వైఖరి ఏంటన్నది తెలుసుకునేందుకే ఇవాళ ఆయనతో భేటీ అయ్యానని, తమ మధ్య ఇదే తొలి సమావేశం అని దిలీప్ సంఘ్వీ వెల్లడించారు. సీఎం జగన్ సహకార ధోరణి సంతృప్తికరంగా అనిపించిందని తెలిపారు.

IN THE COURT OF THE XIIth ADDL. CHIEF JUDGE: C.C.C. AT SECUNDERABAD

O.P. NO.467 OF 2020

Between:

L. Bala Raju...

.....Petitioner

And

S. Mahalakshmi & Others

..Respondents

To

S. Mahalakshmi,
W/o. Sreenath, Major
Occ: Pvt Emp, R/o. H.No.42-743, S.P. Nagar, Moulali, Malkajgiri-500 056.

...Respondents No. 1

2) S. Srinivasulu,
S/o. S.Veeramallu, Major
Occ: Business,
R/o. H.No. 8-12,
Janagam Road
Agriculture Market,
Thirumalagiri,
Suryapet-508 223.

...Respondents No.2

Please take notice that the Petitioner has filed the above O.P.No.467/2020 for compensation and the above OP is posted to **30-12-2021** at 10.30 am. For Your appreance either in person or through Advocate. If you are fail to appear on that day this case will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Counsel for Petitioner
G. ASWINI KUMAR
G. VENKATA NAGESH
Advocates.
Cell No. 98481 45873
9848118646

ప్రెస్టిజ్ క్లీన్ హోమ్ టైఫూన్ వాక్యూం క్లీనర్ మార్కెట్లోకి

హైదరాబాద్, డిసెంబర్ 28: భారతదేశంలో అధిక శాతం ఇళ్లు శుభ్రత కోసం "ఊడ్చుకుని, తుడుచుకునే" విధానాన్నే అనుసరిస్తున్నాయి. అది అంత ఆరోగ్యకరం గాని, సమర్థవంతం గాని కాదు. గరిష్ఠ స్థాయి శుభ్రత అనుభవం రావాలంటే మురికిని పట్టుకోవడం కాదు, కాని మురికిని తొలగించాలి. ఇందుకు సమర్థవంతమైన పరికరం వాక్యూమ్ క్లీనర్. సాంప్రదాయికంగా చెత్తను ఒక చోట నుంచి మరో చోటుకి ఊడ్చుకుంటూ పోవడానికి బదులు వాక్యూమ్ క్లీనర్ మురికిని అక్కడికక్కడే, అప్పటికప్పుడే లోపలికి పీల్చేసుకుంటుంది. ఇందుకోసం ప్రెస్టిజ్ క్లీన్ హోమ్ ఇంటిని పూర్తి స్థాయిలో శుభ్రం చేయగల కాంపాక్ట్‌గా ఉండే, తేలిక బరువు గల టైఫూన్ వాక్యూమ్ క్లీనర్ ను తీసుకువచ్చింది. యూరప్‌లో తయారైన ఈ టైఫూన్ రెండు మోడళ్లలో - టైఫూన్ 11, టైఫూన్ 04 - తీసుకువచ్చింది. 1600 వోల్టుల మోటార్ అమర్చిన శక్తివంతమైన ఈ టైఫూన్ 11, టైఫూన్ 4 వాక్యూమ్ క్లీనర్లు మీ ఇంటిని ఎలాంటి మచ్చ లేకుండా శుభ్రం చేసి అద్దంలా మెరిసేలా చేస్తాయి. 5మీటర్ల పొడవు వైర్ తో పోర్టబుల్ గా ఉండే ఇవి మూలమూలలను తేలిగ్గా శుభ్రం చేస్తాయి. దీనికి అమర్చిన ఆటోమేటిక్ కార్డ్ వైండర్ శుభ్రత పూర్తి చేయగానే వైర్‌ను దానికదే లోపలికి లాగేసుకుంటుంది.టైఫూన్ 11 డస్ట్ కంపార్ట్ మెంట్‌కి బాగ్ ఉండదు. దీని వల్ల తరచు బాగ్ మార్చాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా మెయింటెనెన్స్ వ్యయాలు తగ్గుతాయి. కాంపాక్ట్ గాను, తేలికపాటి బరువుతోను ఉండే టైఫూన్ 04కి సక్షన్ స్పీడ్ కంట్రోలర్ ఉంటుంది. తివాచీలు, టైల్స్, సోఫా కవర్లు వంటి భిన్న ఉపరితలాలు, ఫర్నిచర్ దిగువన, లాప్ టాప్ స్క్రీన్లు, విండో మెష్ లు వంటి ఈ ఉపరితలాల్లో అయినా తేలిగ్గా తిరుగుతూ శుభ్రం చేసే విధంగా సక్షన్ పవర్ ను సెట్ చేయవచ్చు. దీనికి అమర్చిన పెద్ద డస్ట్ బాగ్ వల్ల బాగ్ తరచుగా మార్చాల్సిన అవసరం ఉండదు. కష్టమర్ల ఇళ్లలో జీవనాన్ని మార్చగల విధంగా "ప్రెస్టిస్ క్లీన్ హోమ్" పేరిట ఇన్నోవేటివ్ హోమ్ క్లీనింగ్ సొల్యూషన్లను 2016లో టిటికె ప్రెస్టిజ్ ప్రవేశపెట్టింది. తదుపరి ప్రెస్టిజ్ క్లీన్ హోమ్ దేశ ప్రజలందరి ఇళ్లలో ఉండి తీరాల్సిన క్లీనింగ్ బ్రాండ్ గా మారింది. విశ్వసనీయత, భద్రత, ఆరోగ్యం అనే మూలస్తంభాలుగా ఈ బ్రాండ్ మనుగడ సాగిస్తోంది. ప్రతీ ప్రెస్టిజ్ క్లీన్ హోమ్ ఉత్పత్తికి ఇదే మంత్రం పని చేస్తుంది. ఆవిష్కారం నాటి నుంచి కూడా ఈ బ్రాండ్ దేశంలోని తమ వినియోగదారులందరి కష్టాలు పరిష్కరించే ప్రయత్నం చేస్తోంది. టైఫూన్ ప్రవేశపెట్టడం ద్వారా ప్రెస్టిజ్ క్లీన్ హోమ్ భారతీయులను పారిశుధ్యపరంగా సాధికారం చేస్తోంది. టైఫూన్ 04 ధర రూ.8,995, టైఫూన్ 11 ధర రూ.8,495.ఇవి ప్రెస్టిజ్ ఎక్స్ క్లూజివ్ స్టోర్లు, ఎంపిక చేసిన డీలర్ ఔట్ లెట్లు, మా ప్రత్యేక ఇ-స్టోర్ క్ష్జూం://ఖుఖు.జూతీవర్అస్త్రవఇ.ఎశ్రీబంఅజవ.అఅతిని లోను, ఇతర ప్రసిద్ధి చెందిన ఇ-కామర్స్ సైట్లలోను కూడా అందుబాటులో ఉంటాయి.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.